




19 వ వసంతంలోకి ...

సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

గురువారం 4 డిసెంబర్ 2025 పేజీలు 8




# గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

**వికారాబాద్ జిల్లా ఎన్నికల పరిశీలకులు షేక్ యస్మిన్ భాషా**

**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03):** తాండూరు మండలంలోని గౌతాపూర్, బెల్కాపూర్ క్లస్టర్లను వికారాబాద్ జిల్లా ఎన్నికల పరిశీలకులు షేక్ యస్మిన్ భాషా బుధవారం పరిశీలించారు. గౌతాపూర్ క్లస్టర్‌లో గౌతాపూర్, చౌ న్న గే గ ష్ పూర్, ఎల్మెకన్న గ్రామ పంచాయతీలు, బెల్కటూర్ క్లస్టర్‌లో బెల్కటూర్, చంద్రవంక, చిట్టి ఘణపూర్ గ్రామపంచాయతీలకు సంబంధించిన నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని రిటర్నింగ్ అధికారులు

మిగతా 2లో

# నామినేషన్ పత్రాలు మాయం..!




పెద్దేముల్ మండల గోట్లపల్లి గ్రామ పంచాయతి

- గోట్లపల్లి పంచాయతి తాళం పగులగోట్టి ...నామినేషన్ పత్రాలు ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని దొంగలు
- పోలీసులకు పిర్యాదు చేసిన ఆర్ఓ కోటయ్య
- విచారణ చేపట్టిన తాండూరు డీఏస్పీ నర్సింగ్ యాదయ్య

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 03):** గ్రామ పంచాయతీ తాళం పగుల గొట్టి సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ పత్రాలు క్లష్టర్ నుండి గుర్తు దుండగులు ఎత్తుకెళ్లిన సంఘటన వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలంలో బుదవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికారాబాద్ జిల్లాలోని తాండూరు నియోజక వర్గంలో మొదటి విడుతలో సర్పంచ్ నామినేషన్ పక్రియ ప్రారంభం చేయడంతో పెద్దేముల్ మండల గోట్లపల్లి క్లషర్‌లో హన్మాపూర్, గిర్మాపూర్, గోట్లపల్లి, జైరాంతండా (ఐ) గ్రామ పంచాయతికి సంబందించిన పోటి చేసే సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు నామినేషన్లు వేశారు. గోట్లపల్లి గ్రామ పంచాయతి నుండి సర్పంచ్‌కు 4, వార్డులకు 16 నామినేషన్లు, గిర్మాపూర్ జీపీ నుండి సర్పంచ్‌కు 4 ,

మిగతా 2లో




గోట్లపల్లిలో ఎమ్మార్వోతో వివరాలు తెలసుకుంటున్న తాండూరు డీఏస్పీ నర్సింగ్ యాదయ్య

# మక్కల్లో... మస్తు దోపిడీ..!



- కొనుగోళ్లలో కొర్రీలు, తరుగు పేరిట దోపిడి
- గొనె సంచికి రూ. 25 వసూలు, తూకంలో మోసాలు
- ఉమ్మడి జిల్లాలోని మొక్కజొన్న కేంద్రాల్లో నిండుకున్న మక్కలు
- ఇప్పటి వరకు రంగారెడ్డి వికారాబాద్‌లో 19 వేల మెట్రిక్ టన్నుల మక్కల సేకరణ
- తూకం వేసేందుకు క్యూలో వాహనాలు, కేంద్రాల వద్ద రోజుల తరబడి రైతుల నిరీక్షణ
- కేంద్రాల నుంచి ట్రాన్స్‌ఫోర్టు పోర్టు కానీ మక్కలు, పట్టించుకోని మార్క్‌ఫెడ్ అధికారులు

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03) :** మొక్కజొన్న రైతులు దోపిడికి గురవుతున్నారు. ఆరుగాలం శ్రమించి మార్కెట్‌కు తీసుకొస్తే వ్యాపారులు కనీస ధర కూడ రావడం లేదంటున్నారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం మక్కలకు కనీస మద్దతు ధర ప్రకటించింది. క్వింటాలు రూ. 2,400చొప్పున కొనుగోలు చేయాలని నిర్ణయించింది. మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు చేయించడంలో అధికారులు విఫలం కావడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా రైతులను దోచుకుంటున్నారు. సరుకులో తేమ ఎక్కువగా ఉందనే నెపంతో కొనుగోలుకు ససెమిరా అంటున్నారు. గత్యంతరం లేక రైతులు రోజుల తరబడి మార్కెట్‌లో ఉండి మొక్కజొన్న గింజలను ఆరబెడుతున్నారు. ఇంత చేసినా గిట్టుబాటుధర ఇచ్చేందుకు వ్యాపారులు ఆసక్తి చూడం లేదు. కొనుగోలులో కోర్రీలు ఉండటంతో దళారులను ఆశ్రయించి నష్టపోతున్నారు.

ఓ వైపు ప్రృతి ప్రకోపం.. మరో వైపు ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఆరుగాలం శ్రమించిన అన్నదాతలు అల్లాడిపోతున్నారు. చేతికొచ్చిన పంటను అకాల వర్షాలు నాషనం చేస్తే..

మిగతా 2లో



చేవెళ్ల మార్కెట్‌లో మక్కజొన్న బస్తాలు

# వేతనం నెలకు 6,500 మాత్రమే..

- పదవి దక్కించుకునేందుకు మాత్రం లక్షల్లో ఖర్చు
- అంత ఖర్చు పెట్టేది ప్రజలకు సేవ చేసేటందుకా.. లేకా...!

**కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 3):** సర్పంచ్‌గా పోటీ చేసేందుకు, గెలుపొందేందుకు ఆశావహులు ఉత్సాహ పడుతుంటారు. సర్పంచ్ పదవి దక్కించుకునేందుకు రూ.లక్షల్లో ఖర్చు చేస్తుంటారు. వారి ఉత్సాహం గెలుపొందేందుకు వారు పెడుతున్న ఖర్చును చూసి ప్రజలు సర్పంచ్‌కు వేతనం ఎంత వస్తుందో, ఆ పదవి ద్వారా ఎంత ఆదాయం ఉంటుందో, అందుకే అంతగా ఖర్చు చేస్తున్నారని భావిస్తారు. రూ.లక్షలు ఖర్చు పెట్టి ఒక్కొక్కరిని బతిమిలాడి సర్పంచ్‌గా గెలిస్తే వారికి నెలకు వచ్చే వేతనం రూ.6,500 మాత్రమే. అది కూడా నెలనెలా రాదు. ఎప్పుడో ప్రభుత్వం గ్రాంటు ఇచ్చినప్పుడు తీసుకోవాలి. 1992కు ముందు సర్పంచ్‌లకు వేతనాలు

మిగతా 2లో



# నామినేషన్ పత్రాలు మాయం


గోట్లపల్లి క్లస్టర్‌లో నామినేషన్ పత్రాల వివరాలు తెలుసుకుంటున్న సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్


దొంగలు పగల గోట్టిన తాళంను పరిశీలిస్తున్న డీఏస్పీ


గోట్లపల్లి గ్రామ పంచాయతికి మేన్ గేట్ లేని దృశ్యం

మొదటిపేజీ తరువాయి...

వార్డుకు 14, హన్మాపూర్ జీపీ నుండి సర్పంచ్‌కు 7, వార్డుకు 17, ఇందూరు జైరాంతండా జీపీ నుండి సర్పంచ్‌కు 5, వార్డుకు 21 నామినేషన్లు వచ్చినట్లు అధికారులు తెలియచేశారు. బుదవారం విత్ డ్రా ఉండటంతో ఉదయం సుమారు 9గంటల సమయంలో గోట్లపల్లి పంచాయతి వర్కర్ పంచాయతి కార్యాలయంకు వచ్చి తాళం తీయడానికి వెళ్లగ తాళం పగులగోట్టి ఉంది. వెంటనే పంచాయతి వర్కర్ సంబందిత అధికారులకు సమాచారం అందచేశారు. ఈ విషయం తెలియగానే పెద్దేముల్ ఎంపీడీఓ రతన్‌సింగ్, గోట్లపల్లి పంచాయతి ప్రత్యేకాధికారి , పెద్దేముల్ తహసీల్ధార్ వెంకటేష్ ప్రసాద్, పెద్దేముల్ ఎస్ఐ శంకర్‌లు వచ్చి జరిగిన విషయమై ఆరా తీశారు. జరిగిన విషయాన్ని తెలుసుకోని ఉన్నతాధికారులకు విషయాన్ని తెలియచేయడంతో వెంటనే సబ్‌కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, తాండూరు డీఏస్పీ నర్సింగ్ యాదయ్యలు గోట్లపల్లి గ్రామ పంచాయతి కార్యాలయంకు వచ్చి జరిగిన సంఘటనపై ఆరా తీశారు. గోట్లపల్లి, హన్మాపూర్, గిర్మాపూర్, జైరాంతండా పంచాయతీలను ఎన్ని నామినేషన్లు సర్పంచ్‌కు , వార్డులకు వచ్చాయని సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్‌లు గోట్లపల్లి క్లష్టర్ ఆర్ఓ కోటయ్య, ఏ ఆర్ఓ కుమ్మరి ఆంజయ్యలకు అడిగి తెలుసుకున్నారు. దీంతో నామినేషన్లు వేసిన పలు గ్రామాల సభ్యులు వచ్చి గ్రామ పంచాయతిల్లో నామినేషన్లు దొగంతను జరిగిన విషయం తెలియడంతో ఆచర్య పోయారు. ఆన్‌లైన్‌లో డాటా ఉందని, ఎవరు ఏమి చెప్పిన నమ్మ వద్దని అధికారులు తెలియచేశారు. అనంతరం ఉదయం 10 గంటలకు విత్ డ్రాలు ప్రారంభం చేయాల్సిన అధికారులు మధ్యాహ్నం తరువాత విత్ డ్రాలు మొదలు పెట్టారు .కాగ గోట్లపల్లి గ్రామ పంచాయతికి సంబందించిన సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ల పత్రాలు మినహ ఇతర గ్రామ పంచాయతీల నామినేషన్ పత్రాలు పోయినట్లు తెలస్తుంది. ఆర్ఓ కోటయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దేముల్ పోలీసులు తెలియచేశారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి



మొదటిపేజీ తరువాయి...

పరిశీలకుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ....గ్రామ ప్రంచాయతీల ఎన్నికలు సజావుగా నిర్వహించే క్రమంలో నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి తప్పులు, పొరపాట్లులేకుండాచూడాలన్నారు. నామినేషన్ల పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుడు ఒకటే నామినేషన్ వచ్చినప్పటికీ ఏకగ్రీవం అని ప్రకటించకుండా నిబంధనలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు మెదలుకోవాలని సూచించారు. నామినేషన్ల ప్రక్రియ పరిశీలనలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అసిస్టెంట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, హర్ష్ చౌదరి తాండూర్ ఎంపిడిఓ విశ్వ ప్రసాద్, తహసిల్దార్ తారా సింగ్, రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రెండో విడతలో...5,512 నామినేషన్లు

- 178 సర్పంచ్ స్థానాలకు 1114 నామినేష్లు
- 1,540 వార్డు స్థానాలకు 4,398 నామినేషన్లు
- అత్యధికంగా షాబాద్ మండలంలో, అత్యల్పంగా ఆమనగల్లులో

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03) : సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా రెండో విడతలో చేవెళ్ల, కందుకూరు రెవెన్యూ డివిజన్‌లో డిసెంబర్ 14న పోలింగ్ జరగనుంది. ఇందుకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. మొత్తం 5,512 నామినేషన్లు దాఖలయ్యాయి. అందులో 178 సర్పంచ్ స్థానాలకు 1,114 నామినేష్లు దాఖలయ్యాయి. అలాగే 1,540 వార్డు స్థానాలకు 4,398 నామినేషన్లు దాఖలయ్యాయి. అత్యధికంగా షాబాద్ మండలంలో 41 సర్పంచ్ స్థానాలకు 260 నామినేష్లు దాఖలు కాగా 352 వార్డు స్థానాలకు గాను 884 నామినేషన్లు దాఖలయ్యాయి.

రెండో విడతలో వచ్చిన నామినేషన్ల వివరాలు

| మండలం | సర్పంచ్ | నామినేషన్లు | వార్డులు | నామినేషన్లు |
|---|---|---|---|---|
| ఆమనగల్లు | 13 | 86 | 112 | 336 |
| చేవెళ్ల | 25 | 157 | 218 | 561 |
| కడ్తాల్ | 24 | 153 | 210 | 703 |
| మొయినాబాద్ | 19 | 134 | 166 | 630 |
| షాబాద్ | 41 | 260 | 352 | 884 |
| శంకర్‌పల్లి | 24 | 119 | 210 | 542 |
| తలకొండపల్లి | 32 | 205 | 272 | 742 |
| మొత్తం | 178 | 1,114 | 1,540 | 4,398 |

## వేతనం నెలకు 6,500 మాత్రమే..

మొదటిపేజీ తరువాయి...

లేవు. ఆ తర్వాత చిన్న గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు రూ.600, మేజర్ గ్రామ పంచాయతీల సర్పంచ్‌లకు రూ.1000 మాత్రమే ఇచ్చేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక అప్పటి సీఎం కేసీఆర్ 2015 ఏప్రిల్ 1 నుంచి సర్పంచ్‌ల వేతనం రూ.5వేలు చేశారు. ఆ తర్వాత 2021లో రూ.6,500కు పెంచారు. 2018 తర్వాత నుంచి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసినా ప్రభుత్వం బిల్లులు చెల్లించకుండా ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంచడంతో చిల్లిగవ్వ ఆదాయం రాకపోగా పనులు చేసేందుకు తెచ్చిన అప్పులకు వడ్డీలు మీదపడుతున్నాయని పలువురు వాపోతున్నారు. మరి ఇంత తక్కువ వేతనం, పనులు చేసినా పైసలు రాకపోయినప్పుడు అంత పోటీ ఎందుకు, అంత ఖర్చు చేస్తారంటే సర్పంచ్ ఆ గ్రామానికి ప్రథమ పౌరుడు. ఆ హోదా, ఆ దర్పణం, దర్జా దక్కించుకునేందుకు ఉన్నది అమ్మి అయినా సరే, అప్పులు చేసినా సరే విజయం సాధించాలని ఖర్చు చేస్తున్నారు.

# మక్కల్లో.. మస్తు దోపిడీ..!


హమాలీలు లేక ట్రాక్టర్‌లోనే ఉండిపోయిన బస్తాలు

మొదటిపేజీ తరువాయి...

కొనుగోలు సమయంలో దళారులు, రైతులను అందినకాడకి దోచుకుంటున్నారు. కనీసం పెట్టుబడి కూడా రాదంటూ రైతులు కన్నీళ్లు పెడుతున్నారు. దుక్కి మొదలు విత్తనాలు, ఎరువులు, కలుపు తీత, పంట రక్షణ చర్యల కోసం ఎకరాకు దాదాపు 40-50 వేల వరకు రైతులు ఖర్చు చేస్తున్నారు. వాతావరణ పరిస్థితులు బాగుంటే ఎకరానికి 25-35 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చేదని రైతులు చెబుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు మొక్కజొన్న పంటను కాపాడుకునేందుకు నానా అవస్థలు పడ్డారు. పండిన పంటను స్టోరేజ్ చేసుకునే పరిస్థితి లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.

రంగారెడ్డి జిల్లాలో 67,487 ఎకరాల విస్తీర్ణంలో మొక్కజొన్న పంటను సాగు చేశారు. ఇదే స్థాయిలో వికారాబాద్ జిల్లాలో సాగైంది. ఈ సాగుకు అనుగుణంగా వికారాబాద్, రంగారెడ్డి జిల్లాలో మొత్తం 21 కొనుగోలు కేంద్రాలను మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. వికారాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన 11 కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకు 7 వేల మెట్రికట్ టన్నుల మక్కలు సేకరించారు. అలాగే రంగారెడ్డి జిల్లాలో 10 కేంద్రాల్లో 12 వేల మెట్రిక్ టన్నుల మక్కలను సేకరించారు. మద్దతు ధర క్వింటాకు రూ.2,400 కల్పించారు. కొన్ని కేంద్రాల్లో



మొక్కజొన్న బస్తాలతో నిండిపోయాయి. స్టోరేజీ చేసుకునేందుకు సరైన గోదాంలు లేక ఇబ్బందులు పడుతున్నారు. చేవెళ్ల వ్యవసాయ మార్కెట్‌లో ఇప్పటి వరకు ఇప్పటి వరకు 4 వేల క్వింటాళ్ల మక్కలు కొనుగోలు చేశారు. ఇందులో 2,500 బస్తాలు తూకం వేశారు. ఇంకా తూకం వేసేందుకు క్వింటాళ్ల కొద్ది మక్కలు సిద్ధంగా ఉన్నాయి. తేమశాతం 12 ఉంటేనే సేకరిస్తున్నారు. తేమ శాతం 12 వచ్చేందుకు రైతులు తమ పొలాల వద్ద వారం రోజుల పాటు ఆరబోసి కేంద్రాలకు తరలిస్తే.. అక్కడ మద్దతు ధర రావడం లేదంటున్నారు. తేమ శాతం 12 వచ్చేలా మార్కెట్ యార్డులో రైతులు మక్కజొన్న గింజలను ఆరబెడుతున్నారు. చలికాలం కావడంతో తెల్లారే సరికి మంచు మొత్తం మొక్కలపై కురువడంతో తేమశాతం రావడం లేదంటున్నారు. మక్కజొన్న గింజలపై కప్పేందుకు కనీసం తాడు పత్రీలు కూడా లేవంటున్నారు. గింజలను సంచుల్లో నింపి దాచి ఉంచుదామంటే.. స్టోరేజీకి స్థలంలేక ఇబ్బందులు పడుతున్నారు. గోనె సంచికి రూ. 25 వసూలు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. కేంద్రాల్లో కనీస మద్దతు ధర రాకపోవడంతో దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

**బస్తా వద్ద కిలోన్నర తరుగు తీస్తున్నారు.**

**శ్రీకాంత్, మొక్కజొన్న రైతు ఆలూరు, చేవెళ్ల మండలం**



ఈ సారి రెండెకరాల విస్తీర్ణంలో మొక్కజొన్న పంట సాగు చేశాను. పంట కోసం 50 వేల వరకు పంట పెట్టుబడి పెట్టాను. 90 బ్యాగుల వరకు దిగుబడి వచ్చింది. చలికాలం ఉండటంతో విపరీతమైన మంచు కురుస్తుంది. దీంతో మక్కలు ఆరడం లేదు. వారం రోజుల పాటు చేనువద్దనే మక్కజొన్న గింజలను ఆరబెట్టాను. కేంద్రానికి మక్కలను తరలించేందుకు 1,250 రూపాయలు తీసుకున్నారు. ఇక్కడ గోదాంలో నిలువ ఉంచుదామనుకుంటే.. స్టోరేజీ సమస్య ఉంది. తూకంలో బస్తాకు కిలోన్నర తీస్తున్నారు.


తూకం వేస్తున్న సిబ్బంది

**కొనుగోలు కేంద్రానికి వచ్చి మూడు రోజులైంది**

**నర్సింహులు, మొక్కజొన్న రైతు, ఇబ్రహీంపల్లి, చేవెళ్ల**



30 గుంటల్లో మొక్కజొన్న సాగు చేశాను. గోనె సంచులు లేకపోవ డంతో గింజలను నేరుగా ట్రాక్టర్‌లో నింపి చేవెళ్లలోని కొనుగోలు కేంద్రానికి తీసుకు వచ్చాను. తేమ శాతం ఎక్కువగా ఉండటంతో కేంద్రంలో ఆరబోసాను. మూడు రోజులైంది. ఇంకా అరలేవు. గోనె సంచులు ఉచితంగా ఇవ్వడం లేదు. ఒక్క సంచికి రూ. 25 వసూలు చేస్తున్నారు. వర్షం పడే సూచనలు కనిపిస్తున్నాయి. మక్కలపై తాడిపత్రి కప్పుదామంటే.. తాడి పత్రి లేదు. దీంతో ఏం చేయాలో తెలియడం లేదు. సంచులు ఫ్రీగా ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. తాడిపత్రి సౌకర్యం కల్పించాలి.

## సైబర్ క్రైమ్ జరిగితే వెంటనే
# గోల్డెన్ హవర్‌లో కాల్ చేయాలి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03)ః తెలంగాణ డీజీపీ ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం తరపున సైబర్ నేరాల నివారణ మరియు అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ పట్టణంలోని విశ్వభారతి కళాశాలలో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిటిసి డిఎస్‌పి శ్రీనివాస్ మరియు వికారాబాద్ డిఎస్‌పి శ్రీనివాస్ రెడ్డి లతో పాటు వికారాబాద్ ఎస్.హెచ్.ఓ. హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు కళాశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... సైబర్ నేరగాళ్లు ఏ విధంగా కొత్త పద్ధతుల్లో లింకులు, సందేశాలు, నకిలీ మెయిల్స్ పంపి మోసాలకు పాల్పడుతున్నారో సవివరంగా తెలియజేశారు. ముఖ్యంగా, మోసం జరిగిన వెంటనే అప్రమత్తమై నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930కు కాల్ చేయడం యొక్క ప్రాముఖ్యత, తద్వారా నిధులను నిలిపివేసేందుకు ఉపకరించే గోల్డెన్ అవర్, పి.ఓ.హెచ్. గురించి వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం ముగింపులో, సైబర్ నేరాలపై ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటామని, ఎటువంటి మోసాలకు గురికాబోమని విద్యార్థులు మరియు కళాశాల సిబ్బందితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఇతర సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.

# బంగారం కోసం వృద్ధురాలి హత్య

- పట్టుబడ్డ నిందితులు రిమాండ్
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పి స్నేహ మెహ్రా...




వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (డిసెంబర్ 03)ః బంగారం కోసం వృద్ధురాలిని హత్య చేసిన నేరస్తులు పట్టుబడ్డట్లు వికారాబాద్ జిల్లా ఎస్పి స్నేహ మెహ్రా తెలిపారు. చన్‌గోముల్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన వృద్ధురాలి హత్య కేసు వివరాలను బుధవారం ఎస్పి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... చెన్‌గోముల్ గ్రామానికి చెందిన బేగరి రాములమ్మ భర్త లేట్ రామయ్య (80)ని బెల్కటూరి నరేష్, మెహర్, బూతులు కలిసి 18.11.2025 నాడు మధ్యాహ్నం 1230 గంటలకు హత్య చేసినట్లు విచారణలో తేలిందన్నారు. మృతురాలు మెహర్ ఇంటికి రాగా, అప్పుడు మెహర్ నరేష్ కు ఫోన్ చేసి రమ్మని చెప్పగా నరేష్ వాళ్ళ ఇంటికి రాగా అక్కడ ముగ్గురు కలిసి మృతురాలిని గొంతు పిసికి చంపి ఆమె దగ్గర ఉన్న బంగారు గుండ్ల దండ, ఆరు వెండి గాజులు, ముక్కు పుడుకలను తీసుకొని, అక్కడే ఉన్న గోనె సంచిలో శవాన్ని ఉంచి, అదే రోజు రాత్రి సమయంలో అదే ఊరిలో ఉన్న పాడు బడ్డ జలీల్ ఖాన్ ఇంట్లో పడేసినారని తెలిపారు. అక్కడ పడిపోయిన ఆమె యొక్క ఆకుపోకలు వేసుకొనే సంచి మరియు వాటిలోని వస్తువులను ఇంటి పైన పడవేసినారని తెలిపారు. అట్టి ఆకూపోకల సంచిని కాల్చివేసినారు. నేరస్తుల నుండి అట్టి బంగారు గుండ్లు, వెండి గాజులు, సున్నం డబ్బా, జర్దా మరియు పోకల డబ్బా, రెండు తాళం చెవిలు మరియు మృతురాలి ఆకూపోకల సంచిని కాల్చిన ముక్కలు స్వాధీనపరచుకోవడం జరిగిందన్నారు. ఈ మేరకు నింధితులను రిమాండ్‌కు పంపించడం జరిగిందన్నారు.

## కాంగ్రెస్ సంక్షేమ పథకాలే
# తన గెలుపుకు సోపానాలు

### మర్పల్లి సర్పంచ్ అభ్యర్థి మదుగు రామేశ్వర్




మర్పల్లి మేజర్‌న్యూస్ (డిసెంబర్ 03): కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలుస్వీకర్ తనపై ఉంచిన నమ్మకాలు,తన గెలుపుకు సోపానాలని మర్పల్లి గ్రామ సర్పంచ్‌అభ్యర్థి మదుగు రామేశ్వర్ అన్నారు. మర్పల్లి మండల కేంద్రంలో మంగళవారం గ్రామ నాయకులు గూడెపు రాములుయాదవ్, ఖలీమొద్దీన్, సుభాష్‌యాదవ్,మరికొందరి సమక్షంలో హనుమాన్ మందిరంలో, చర్చిలో, సయ్యద్ పటేల్ దర్గాలో పూజలు చేసి నామినేషన్‌ను వేశారు అనంతరం ఆయన స్వ్యాప్రతినిధితో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపర్చడంతో స్పీకర్ జి.ప్రసాద్‌కుమార్ దీవెనలతో సర్పంచ్‌గా పోటీలో నిలవడుతున్నట్లు ఆయన తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలు చెపడుతుందనీ అందులో భాగంగా తన గెలుపు తధ్యమనీ ఆయన ధీమ వ్యక్తం చేశారు.తన గెలుపుతో గ్రామాన్ని ప్రగతి ప్రధంలో నడిపిస్తానని ఆయన తెలిపారు.అభివృద్ధితో పాటు పెదలకు ఎప్పుడు అండగా ఉంటాననీ ఆయన తెలిపారు అప్పటికే తన సంపాదనలో పేదలకు తన వంతుగా సహాయం అందిస్తున్నట్లు తెలిపారు గత రెండు సంవత్సరాల క్రితం భారివర్షం పడడంతో ఓ గిరిజన మహిళ వాగులో కొట్టుకు కు పోగా పేదలైనా నలుగురు అనాదలుగా మిగిలిన ఆమే బిడ్డల పేర 1.50 లక్షల రూపాయలు డిపాజిట్ చేసినట్లుఆయన తెలిపారు ఇక గ్రామంలో ఏ పేద వారు మరణించిన తన వంతుగా వారి కుటుంబానికి 5 వేల ఆర్థిక సహాయం చేస్తున్నట్లు ఆయన తెలిపారు మండల కేంద్రంలో ప్రసాద్కుమార్ 30 కోట్లతో మేన్ రొడ్డులో డివైడర్ రొడ్డు పనులు ప్రారంభించినట్లు తెలిపారు.మర్పల్లి గ్రామాన్ని తన శాయశక్తుల అభివృద్ధి చేస్తాననీ బటర్‌ప్లై హైమాక్కు లైట్లు గ్రీన్ సీనరీ వంటివి ఏర్పాటు చేసి మర్పల్లి గ్రామాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్తుతాననీ ఆయన తెలిపారు ఓ వైపు అభివృద్ధి మరో వైపు ప్రజలసంక్షేమం కోసం ఆహర్నిషలు కష్టపడతాననీ ఆయన తెలిపారు.ప్రజలు సైతం కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారనీ గ్రామ పెద్దనాయకులు రాములుయాదవ్, ఖలీమొద్దీన్, సుభాష్‌యాదవ్‌ల దీవెనలతో మరికొందరు నాయకుల సహాయసాకారాలతో తను ముందుకెళ్తుతాననీ ఆయన తెలిపారు.

## పల్లె"పోరు"కు సిద్ధమవుతున్న అభ్యర్థులు...

### 3వ విడత సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ..



ప్రాడార్ మేజర్ న్యూస్, (డిసెంబర్ 3): గ్రామాలలో ఎన్నికల నంబరాలు మొదలయ్యాయి. గ్రామపంచాయతీ, వార్డు సభ్యుల ఎన్నికల నమరానికి సర్పంచ్ అభ్యర్థులు, వార్డ్ నెంబర్లు బుధవారం మన్నెగూడ, చెన్గోముల్ కేంద్రాలలో నామినేషన్లు వేయడం జరిగింది. అభ్యర్థులు నామినేషన్లు వేయ దానికి అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. పూదూర్ మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామ సర్పంచ్‌గా అభ్యర్థి సురేందర్, మీర్జాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కొన్నింటి సుజాత,మన్నెగూడ సర్పంచ్ అభ్యర్థిగా ధరక్షన్ తమన్న, చెన్గోముల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా శ్రీనివాస్ రెడ్డి నామినేషన్లు వేయడం జరిగింది.అభ్యర్థులు భారీగా మద్దతు దారులతో కలిసి వచ్చి నామినేషన్లు వేశారు. అనంతరం వారు గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు. నామినేషన్ కేంద్రాల వద్ద సంబంధిత అధికారుల పర్యవేక్షణలో అభ్యర్థుల సందేహాలు నివృత్తి చేయడం కోరకు కేంద్రాల వద్ద సహాయక కేంద్రాలను ఏర్పాటు చేశారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. మొదటిరోజు అన్ని కేంద్రాలలో కలిపి 30 సర్పంచ్ అభ్యర్థులు 83 వార్డు సభ్యులకు నామినేషన్లు దాఖలు అయినట్లు ఎంపీడీవో పాండు తెలిపారు.

## సీఐ శ్రీనాథ్‌కు శుభాకాంక్షల వెల్లువ

### శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్



శామీర్ పేట,మేజర్ న్యూస్(డిసెంబర్,03): శామీర్ పేట పోలీస్ స్టేషన్‌కు జాతీయస్థాయిలో ఏడవ స్థానం, రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం దక్కడంతో బుధవారం తూముకుంట మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్ ఆధ్వర్యంలో పలు కాలనీల అధ్యక్షులు, నాయకులు సీఐ శ్రీనాథ్ కు, పోలీస్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బొకేలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు టి ఆర్ రవీందర్ గౌడ్, యం. బిక్షపతి యాదవ్, యం. మల్లేష్ యాదవ్,యం. రాజు యాదవ్, ద్వారకపురి కాలనీ అధ్యక్షులు యాదవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాసుల మహేష్ గౌడ్, క్యాషియర్ ఆనంద్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, మంచాల మహేష్ కత్తి మధు తదితరులు పాల్గొన్నారు.

**NAME CHANGE**

I Ambika Kisan Rathod w/o Moderesa Kishan, Age 43 yrs, R/o: H.No 2-79/1, Bhatlakunta Thanda, Dongayenkepally, Doma Mandal, Vikarabad District, Telangana - 501502. I have changed my name from Moderesa Ambi Bai to Ambika Kisan Rathod vide affidavit Dt: 02.12.2025.

## మొదటి రోజు మందకొడిగా నామినేషన్లు : ఎంపీడీవో బాలశంకర్



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03) : మండలంలోని 9 క్లస్టర్ కేంద్రాలలో సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ ప్రక్రియ బుధవారం మందకొడిగా జరిగింది. ఆగపల్లి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ఏర్పుల శైలజ రాజు, అదే విధంగా లోయపల్లి బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బొట్టు ఆంగోత్ రఘురాం నామినేషన్ ధాఖలు చేశారు. 9 క్లస్టర్ల పరిధిలో 23 సర్పంచ్ పదవులకు, 216 వార్డు సభ్యులకు బుధవారం మొదటి రోజు 15 సర్పంచ్, 28 వార్డు సభ్యుల పదవులకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎంపీడీవో బాలశంకర్ తెలిపారు. మండలంలోని 9 క్లస్టర్ నామినేషన్ సెంటర్లను ఎంపీడీవో బాలశంకర్, తహసీల్దార్ ఎంవివి ప్రసాద్ రావు పరిశీలించారు. అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించే క్రమంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కటి క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే వాటిని ఆమోదించాలని అధికారులకు పలు సూచనలు చేశారు.

# అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన మహాపడి పూజ

## సాయికిరణ్ గౌడ్ 18వ పడిపూజలో పాల్గొన్న అయ్యప్పలు, నాయకులు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 03): కందుకూరు మండలం కొత్తూర్ గ్రామానికి చెందిన సాయికిరణ్ గౌడ్ పదునెట్టాంబడి అయ్యప్ప మహాపడి పూజ వైభంగా నిర్వహించారు.బుధవారం మండల కేంద్రంలోని చందుపట్ల నర్సింహారెడ్డి పంక్షన్ హాల్లో శ్రీశ్రీ చంద్రమోహన్ నాయర్ గురుస్వామి అమృతహస్తాలతో అండెకార్ కుమార్ గురుస్వామి, రామేశ్వర గురుస్వామి ఆధ్వర్యంలో 18 వ మెట్టు పూజలో భాగంగా అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. స్వామి 18 మెట్లు పూలమాలలతో అలంకరించి అయ్యప్ప, గణపతి, కుమార స్వామి విగ్రహాలకు పూజలు చేశారు. స్వాములు శరణు ఘోషల మధ్య భజన కీర్తనలు పాడుతూ ప్రత్యే పడిపూజ చేశారు. తెలంగాణ ఫోక్ సింగర్ జంగిరెడ్డి భక్తి గీతాలతో భక్తులను అలరించారు. పూజలో మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కృష్ణ గౌడ్, గురుస్వాములు శ్రీనివాస్‌రావు, మల్లారెడ్డి,సత్యనారాయణరెడ్డి,ముకుంద చారీ, పెంటయ్య చారీ, శేఖర్‌గౌడ్,ఎం.రవి, ప్రభాకర్ గౌడ్, చెన్నకేశ్వర్ ముదిరాజ్, రామ కృష్ణ చారీ, బాబుగౌడ్,ఏ.జంగయ్య, శ్రవణ్ కుమార్, డి.కుమార్, సత్యనాయణ, దేవేందర్, వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన అయ్యప్ప,శివ, అంజనేయ స్వామి మాలాధారణ స్వాములు,భక్తులు పాల్గొన్నారు.



# బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతిలో ప్రజాస్వామ్యం ఖూనీ..!

- గ్రామానికి చెందిన కొందరు సర్పంచ్ పదవికి బహిరంగవేలం
- పోటా పోటీగా సాగిన వేలంలో రూ. 55లక్షలు పలికిన సర్పంచ్ పదవి
- ఎన్నికల కమీషన్ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించిన వేలంపాటపై సర్వత్రా విమర్శలు
- వేలంపాటతో నిమిత్తం లేకుండ

మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య ఆధ్వర్యంలో సర్పంచ్ పదవికి ఇద్దరు కాంగ్రెస్ మద్దతు అభ్యర్థులు నామినేషన్ల దాఖలు



బ్రాహ్మణపల్లి సర్పంచ్ పదవికి బహిరంగ వేలంపాటలో ఆశావాహులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 03):ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును వినియోగించుకొని వారికి నచ్చిన నాయకుడిని ప్రజాప్రతినిధిగా ఎన్నుకోవాల్సి వుండగా మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతిలో మాత్రం ప్రజల అభీష్టం, ఓట్లతో నిమిత్తం లేకుండ గ్రామ ప్రథమ పౌరుడైన సర్పంచ్ పదవికి బహిరంగ వేలం నిర్వహించడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఓటర్లను భయభ్రాంతులకు, ప్రలోభాలకు గురిచేయడం వంటివే కాకుండ బహిరంగవేలం ద్వారా ప్రజాప్రతినిధులను నిర్ణయించడం ఎన్నికల కమీషన్ నిబంధనలకు పూర్తిగా విరుద్ధమైనప్పటికి బుధవారం బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్మాణ తుదిదశలో ఉన్న ప్రభుత్వ పాఠశాల భవనం ఎదుట కొందరు వ్యక్తులు లక్షల రూపాయలకు సర్పంచ్ పదవికి బహిరంగవేలం పాట నిర్వహించారు. ఈసందర్భంగా ఆశావాహుల మధ్య పోటాపోటీగా సాగిన వేలంపాటలో బ్రాహ్మణపల్లి సర్పంచ్ పదవిని 55లక్షల రూపాయలకు వేముల సందీప్ అనే వ్యక్తి దక్కించుకోగా ఈ వేలంను కాదని ఎవరైనా సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేస్తే 55లక్షలకు రెట్టింపుగా కోటి 10లక్షల రూపాయలు జరిమానాగా నిర్ణయించడం గమనార్హం. ఇదిలా ఉండగా గ్రామంలో కొందరు నిర్వహించిన వేలంపాటతో నిమిత్తం లేకుండ బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య ఆధ్వర్యంలో మాజీ ఉపసర్పంచ్ నారకట్ల వెంకటయ్యయాదవ్, సింగిల్‌విండో డైరెక్టర్ రాజగోని రమేష్‌యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాబా, యువజన కాంగ్రెస్ గ్రామకమిటి అధ్యక్షులు అంజియాదవ్‌తో పాటు కాంగ్రెస్‌సీనియర్ నాయకులు ఇంద్రారెడ్డి తదితరులతో కలిసి కాంగ్రెస్ మద్ధతు అభ్యర్థులుగా సిరగోని జంగయ్యయాదవ్, జెల్ల రమేష్‌గౌడ్‌లు బ్రాహ్మణపల్లి రైతువేదిక క్లస్టర్‌లో సర్పంచ్ అభ్యర్థిత్వానికి తమ నామినేషన్ దాఖలు చేశారు. కాగా ఎన్నికల కమీషన్ నిబంధనలను దిక్కరించి ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తూ డబ్బులున్నవారే సర్పంచ్ కావాలన్న నియంతృత్వానికి తెరలేపిన వ్యక్తులపై ఎన్నికల కమీషన్, సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాల్సిందేనని స్థానికులు పేర్కొంటున్నారు.



బ్రాహ్మణపల్లి సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేస్తున్న జంగయ్యయాదవ్

# దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత



ఆమనగల్లు మేజర్ న్యూస్ (డిసెంబర్ 03) దైవ చింతలతోనే మానసిక ప్రశాంతత సాధ్యమని ప్రతి ఒక్కరు దైవ నామస్మరణను అలవర్చుకోవాలని మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు సూచించారు. బుధవారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రబీఖ్య తండాలో హనుమాన్ స్వాములు నిర్వహించిన ఇరుముడి పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల్లో పాల్గొన్న ఆయనను స్వాములు, భక్తులు సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ కార్యక్రమాలు శాంతికి దోహదపడతాయని, ప్రతి ఒక్కరు దైవ చింతన తో ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నంద్రియ నాయక్, జైపాల్ నాయక్, శ్రీను నాయక్, మల్లేష్ నాయక్, హనుమాన్ స్వాములు పాల్గొన్నారు.

# రావులపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 3)ః ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, సామాజిక కార్యకర్త, పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు పాపగారి ఆశీర్వాదం అన్నారు. బుధవారం చేవెళ్ల మండల పరిధిలోని రావులపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థులు వారి తలిల్లదండ్రుల సహకారంతో రకరకాల శాఖాహారపు వంటలు సిద్ధం చేసుకుని పాఠశాలలోని తోటి విద్యార్థులకు వడ్డించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మంచి ఆహారపు అలవాట్లను విద్యార్థి దశ నుండే పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థుల్లో చదువుతోపాటు తల్లిదండ్రులకు సహకారం అందించడం, వ్యాపారం మెలకువలు, స్వయం ఉపాధిలాంటి విషయాలపై అవగాహన పెంచుకుంటారన్నారు. ఆరోగ్యానికి హాని కలిగించే ఆహారపు అలవాట్లకు బదులుగా పౌష్టిక ఆరోగ్యాన్ని, సమతుల్యపు ఆహారాన్ని తీసుకోవడానికి అలవాటు చేసుకుంటారన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మోర లక్ష్మణ్, పాఠశాల అంగన్‌వాడీ టీచర్ కమల, ఈశ్వరమ్మ, దేవమ్మ, విద్యార్థులు ఉన్నారు.

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు

# టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

- టీఎస్ యుటీఎఫ్ జిల్లా కోశాధికారి జగన్నాథ శర్మ
- మండల టీఎస్‌యుటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక
- అధ్యక్ష,కార్యదర్శులు బుగ్గరాములు, మహేష్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 03): ఇన్ సర్వీస్ ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని టీఎస్ యుటీఎఫ్ జిల్లా కోశాధికారి జగన్నాథ శర్మ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కందుకూరు మండల మహసభ బుధవారం మండలంలోని కందుకూరు ఉన్నత పాఠశాలలో కే.రవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్నాథ శర్మ మాట్లాడుతూ... వృత్తిలో ఉన్న ఉపాధ్యాయులను టెట్ ( టీచర్ అర్హత పరీక్ష రాయమనడం సమంజసం కాదని వారికి ప్రభుత్వం మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరారు. మండల ఇంచార్జీ కల్పన మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యలపై టీఎస్ యుటీఎఫ్ ముందుంటుందని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

★మండల టీఎస్‌యుటీఎఫ్ నూతన కమిటీ: అధ్యక్షులుగా డాక్టర్ బుగ్గరాములు. ప్రధానకార్యదర్శి వి.మహేష్,ఉపాధ్యక్షులు ఆర్.జంగయ్య, సి.కళావతి, కోశాధికారి సీహెచ్ యాదయ్య, ఆడిట్ కన్వీనర్ కె.రవి, ఎఫ్‌డబ్యూఫ్ కన్వీనర్ విశ్వ ప్రమోద్, వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ పత్రిక కన్వీనర్ ఎండి.నజీర, మహిళకమిటీ మల్లీశ్వరీ, టి.భార్గవి, జిల్లా కౌన్సిలర్లుగా చెన్నయ్య, ఈశ్వర్,మండల కార్యదర్శి జైపాల్, శేఖర్,కుమార్, అమృత,అంజనేయులు, ఆకులమైలారం, కందుకూరు, లేమూర్ కాంప్లెక్స్ జానా శ్రీను, వెంకటాచారీ, గోరేటి నర్సింహలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 3)ః చేవెళ్ల పట్టణ కేంద్రంలోని భవిత సెంటర్‌లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను ఘనంగా జరిపారు. ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు పలు ఆటల పోటీలు నిర్వహించారు. ప్రతిభ చాటిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా భవిత సెంటర్ ఐఈఆర్పీ సువర్ణమాల, అనిత మాట్లాడుతూ....దివ్యాంగులకు అండగా భవిత కేంద్రాలు అండగా ఉంటాయన్నారు. దివ్యాంగుల పట్ల చిన్నచూపు తగదని, వారికి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలని సూచించారు.



# కీసరగుట్టలో కోతుల దాడి..

## భక్తులు, స్థానికుల్లో భయాందోళన

● తీవ్ర గాయాలపాలైన అఖిల్.. స్వల్ప గాయాలతో ఆంజనేయులు, పూజారి వెంకటేష్

**కీసర, మేజర్ న్యూస్,డిసెంబర్ 3:**
కీసర మండలంలోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక-పర్యాటక క్షేత్రం కీసరగుట్టలో కోతుల బెడద రోజురోజుకు తీవ్రరూపం దాలుస్తోంది. ఆలయ పరిసరాలు, జనావాసాల్లో కోతుల దాడులు పెరుగుతుండటంతో స్థానిక ప్రజలతో పాటు దర్శనానికి వస్తున్న భక్తులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.
ఇటీవల కొత్తగా కనిపిస్తున్న ఓ కోతి దూకుడుగా వ్యవహరిస్తూ పలువురిపై వరుస దాడులకు పాల్పడిందని గ్రామస్థులు,ఆలయ ప్రాంత వాసులు తెలిపారు. ఈ దాడుల్లో అఖిల్ తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని శరీరంపై పలు చోట్ల లోతైన గాట్లు పడి, వైద్యులు 12 వరకు కుట్లు వేసినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు.
అదే ఘటనలో ఆలయ సిబ్బంది తోటమాలి ఆంజనేయులు, ఆలయ పూజారి వెంకటేష్ స్వల్ప గాయాలతో స్థానికంగా ప్రథమ చికిత్స పొందినట్లు తెలిపారు. సమీప గురుకుల పాఠశాల విద్యార్థులపై కూడా కోతులు దాడి చేసి కరిచాయని, బాధితుల్లో కొందరికి 4 నుంచి 12 కుట్లు పడినట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే ప్రజలు వెనుకడుగు వేస్తున్నారని, కోతులు వెంబడించడం, కరవడం వంటి ఘటనలు నిత్యకృత్యంగా మారాయని గ్రామస్థులు తెలిపారు. బయటి ప్రాంతాల నుంచి కొందరు వివిధ రకాల కోతులను కీసరగుట్టకు తీసుకొచ్చి వదిలిపెడుతున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతుండటంతో పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారుతోంది.
కీసరగుట్ట తెలంగాణలో ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా, పర్యాటక గమ్యస్థానంగా





ప్రత్యేక గుర్తింపు కలిగి ఉందని, ఇలాంటి ఘటనలు ఆలయ ప్రతిష్టకు, పర్యాటక అభివృద్ధికి ఆటంకంగా మారుతున్నాయని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం వెంటనే స్పందించి, దాడులకు పాల్పడుతున్న ప్రమాదకర కోతిని ప్రత్యేక బృందాలతో బంధించి, జనావాసాలకు, భక్తుల రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు ఏకగ్రీవంగా డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా కోతుల నియంత్రణకు శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రజల భద్రతే ప్రధాన కర్తవ్యంగా తక్షణ చర్యలు తీసుకోవాలని కీసరగుట్ట ప్రాంత ప్రజలు ప్రభుత్వాన్ని మరియు సంబంధిత అధికారులను గట్టిగా కోరుతున్నారు.

# డబుల్ బెడ్రూం కాలనీలో ప్రభుత్వ బడి

● అదనపు కలెక్టర్ రాధికా గుప్త చేతుల మీదుగా ఆరంభం
● ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య
● త్వరలో ఆధునిక వసతులతో నూతన భవనం నిర్మాణం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (డిసెంబర్, 3):
ప్రభుత్వ పాఠశాలల ద్వారానే పేద, మధ్యతరగతి పిల్లల భవిష్యత్‌కు బలమైన పునాది పడుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్త స్పష్టం చేశారు. బుధవారం రాంపల్లి డబుల్ బెడ్రూం ఇళ్ల కాలనీలో ఏర్పాటు చేసిన నూతన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యా శాఖ అధికారిణి ఐ. విజయకుమారితో కలిసి ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీలో 52 బ్లాక్‌ల కుటుంబాలకు చెందిన పిల్లలకు సమీపంలో ఒక కిలోమీటర్ పరిధిలో ప్రభుత్వ బడి అందుబాటులో లేకపోవడంతో, విద్యా హక్కు చట్టం, 2009 నిబంధనల మేరకు ఈ పాఠశాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం స్థానిక పెద్దలు, ప్రజా ప్రతినిధుల సహకారంతో కీసర మండల విద్యా శాఖ అధికారి ఎం. జమదగ్ని ఆధ్వర్యంలో, షాపింగ్ కాంప్లెక్స్‌లో కేటాయించిన మూడు హాల్స్‌లో ఎస్‌జి. శ్రీనివాస్ ఎస్‌జిటి పర్యవేక్షణలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు మొత్తం 30 మంది విద్యార్థులతో తరగతులు కొనసాగుతున్నాయని వివరించారు.
పాఠశాల ప్రారంభోత్సవంలో నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి, కీసర కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాంరెడ్డి, చీర్యాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రవీందర్, 52 బ్లాక్‌ల చైర్‌పర్సన్లు, స్థానిక ప్రజా





ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లా అదనపు పాఠశాల అధికారి అయ్యన్న (%ూూ%) ఇక్కడి విద్యా వసతులు, మధ్యాహ్న భోజన పథకం అమలు అవకాశాలను పరిశీలించారని అదనపు కలెక్టర్ తెలిపారు. త్వరలోనే సీఎస్ఐఆర్ దాతల తోడ్పాటుతో ఇదే కాలనీలో ఆధునిక ప్రమాణాలతో నూతన భవన నిర్మాణం ప్రారంభించనున్నట్లు ప్రకటించారు.
బడుల అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తావివ్వకుండా అందరూ సమష్టిగా కృషి చేయాలని, భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ఆదర్శవంతమైన విద్యా ఆలయాన్ని నిర్మించుకుందామని ఆమె పిలుపునిచ్చారు. ప్రైవేట్ పాఠశాలల వైపు వెళ్లకుండా తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, అధిక సంఖ్యలో పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని అదనపు కలెక్టర్ కోరారు.

# నవీన ఆదర్శలో బాబు రాజేంద్రప్రసాద్ జయంతి

**కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 3):** కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో బుధవారం భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ జయంతిని నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు రాజేంద్రప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రిన్సిపాల్ డీవీ.నరేశ్ రాజ్ మాట్లాడుతూ తొలి రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. గొప్ప గురువుగా, న్యాయవాదిగా, రచయితగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా ఇలా ఎన్నో సేవలను అందించారన్నారు. వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

## భవితా సెంటర్‌లో చిన్నారులకు ఆటల పోటీలు



**దోమ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03)**: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దోమ మండల కేంద్రంలోని భవితా సెంటర్లో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వివిధ ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. అదేవిధంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గ్యామ, అదేవిధంగా మండల విద్యాధికారి వెంకట్ సామాజిక సేవకురాలు అయినటువంటి అనిత, నికిత, గండిపేట ప్రధానోపాధ్యాయులు రాములు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వాతి, ఉపాధ్యాయులు రాధిక గోపాల్, సాయికుమార్, శ్రీను పాల్గొన్నారు.

## ఆదరించండి అభివృద్ధి చేస్తాం...

● మూడో వార్డ్ సభ్యునిగా అవకాశం ఇవ్వండి
● మూడో వార్డు అభ్యర్థి అనురాధ విజయ్ కుమార్



దోమ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03): దోమ మండలం పరిధిలోని ఖమ్మం నాచారం గ్రామంలో మూడో వార్డు మెంబర్‌గా ఆశీర్వదించి గెలిపించం డి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని ఆ గ్రామ మూడో వార్డు అభ్యర్థి సాలెటి అనురాధ విజయ్ కుమార్ కోరారు. బుధవారం దోమ మండలంలోని మోత్కూర్ గ్రామంలో నామినేషన్ వేస్తున్న సందర్భంగా సాలేటి అనురాధ మాట్లాడుతూ ఖమ్మం నాచారం మూడో వార్డు మెంబర్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలో ఉన్నందున ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని సాలెటి అనురాధ విజయ్ కుమార్ తెలియజేశారు. గతంలో కూడా సాలేటి కుటుంబం నుండి సాలేటి వెంకట్ వార్డు మెంబర్ అభ్యర్థిగా గెలిచి ఆ వార్డు ప్రజలకు మంచి పనులు చేశారు.

## పరిగి మున్సిపల్ 9వ వార్డులో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన మహిళలు



**ఎమ్మెల్యే టిఆర్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న మహిళలు.**

**పరిగి. మేజర్ న్యూస్. (డిసెంబర్ 03).** పరిగి పురపాలక పరిధిలో గల 9వ వార్డు మాజీ కౌన్సిలర్ రియాజ్ ఆధ్వర్యంలో శాంతినగర్ కాలోనికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు మహిళలు బుధవారం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమోహన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీని విడి కాంగ్రెస్ చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జోరుగా కొనసాగుతున్నాయని పేర్కొనారు. మహిళల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తుందని మహిళల అభివృద్ధికి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురామ్ రెడ్డి, డిసిసి కార్యదర్శి లాల్ కృష్ణ ప్రసాద్, పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ నాయకులు గనెమోని శ్రీనివాస్, పాలాది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అన్ని సవ్యంగా ఉండి సహాయం చేయకపోవడం నిజమైన వికలాంగత్వం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03) కుర్చీలో కూర్చొని లేవక పోవడం శారీరకంగా వికలాంగత్వం అయితే అన్ని సవ్యంగా ఉండి సహాయ పడకపోవడం నిజమైన వికలాంగత్వం అని ఎంఈఓ పాండు చెప్పారు. బుధవారం ఆమనగల్లు భవిత సెంటర్ లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేశారు. అనంతరం అంద ఉపాధ్యాయులు మల్లేష్, శ్రీను లను సన్మానించి విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరి, లావణ్య, సిఆర్పి లు షేక్ అహ్మద్, కిషన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మూడో విడతలో.. మొదటి రోజు నామినేషన్లు అంతంత మాత్రమే!

## 174 సర్పంచ్ స్థానాలకు 163, 1593 వార్డు స్థానాలకు 398 నామినేషన్లు

**మూడో విడతలో.. మొదటి రోజు నామినేషన్ల వివరాలు**

| మండలం | సర్పంచ్ | నామినేషన్లు | వార్డులు | నామినేషన్లు |
|---|---|---|---|---|
| అబ్దుల్లాపూర్‌మెట్ | 14 | 14 | 134 | 77 |
| ఇబ్రహీంపట్నం | 14 | 12 | 144 | 32 |
| కందుకూరు | 35 | 39 | 312 | 70 |
| మాడ్గుల | 34 | 29 | 302 | 48 |
| మహేశ్వరం | 30 | 40 | 258 | 107 |
| మంచాల | 23 | 15 | 216 | 29 |
| యాచారం | 24 | 14 | 232 | 35 |
| మొత్తం | 174 | 163 | 1,598 | 398 |



కాశగూడెం సర్పంచ్ , వార్డుసభ్యుల అభ్యర్థులతో ఏఎమ్‌సి మాజీ చైర్మన్ కిషన్‌రెడ్డి

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03) : మూడో విడతలో ఇబ్రహీంపట్నం, కందుకూరు రెవెన్యూ డివిజన్‌లో బుధవారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఉదయం1030 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను రిటర్నింగ్ అధికారి స్వీకరించారు. 174 సర్పంచ్ స్థానాలకు 163 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. అలాగే 1,598 వార్డు స్థానాలకు 398 నామినేషన్లు దాఖలయ్యాయి. మొదటి రోజు నామినేషన్లు అంతంత మాత్రంగానే ఉన్నాయి. నామినేషన్లకు మరో రెండురోజులు గడవు ఉండటంతో నామినేషన్ల సంఖ్య తక్కువగా నమోదైంది. ఈనెల 6న నామినేషన్ల పరిశీలన, 9వ తేదీ నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు నిర్ణయించారు. ఈనెల ఈనెల 17న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరగనుంది. మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్, సాయంత్రం ఫలితాలు వెల్లడి కానున్నాయి.

# సీఎం వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దహనం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 3): సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు హిందూ దేవీదేవతలను అవమానించినట్లుగా ఉన్నాయని బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ప్రధాన రహదారిపై బుధవారం ర్యాలీ నిర్వహించి పోలీస్‌స్టేషన్ ముందు సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....హిందూ దేవీదేవతలను అవమానించినట్లుగా సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు తీవ్ర అసంతృప్తిని రేకెత్తించాయని, అలాంటి వ్యాఖ్యలను హిందూ సమాజం ఎట్టి పరిస్థితుల్లోను అంగీకరించదన్నారు. రాష్ట్ర పగ్గాలు చేపట్టిన బాధ్యత స్థానంలో ఉన్న వ్యక్తి ప్రజల మత మనోభావాలను దెబ్బతీయడం దౌర్భాగ్యకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలవాల్సిన సీఎం పదవిని రేవంత్‌రెడ్డి తేలికపాటుగా తీసుకున్నారని మండిపడ్డారు. హిందువుల మనోభావాలను గాయపరిచే ప్రసంగాలు మానుకోవాలని, నోరు ఆ దుపులో పెట్టుకోవాలన్నారు. వెంటనే హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాషాయదళం రుచి చూపించాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు కుంచం శ్రీనివాస్, దేవుని శర్వలింగం, జయశంకర్‌గౌడ్, అల్లాడ శ్రీనివాస్, చీర శ్రీనివాస్, శ్రీనివాస్, శ్రీకాంత్‌రెడ్డి, బండారి చంద్రశేఖర్‌రెడ్డి, బేరి బాల్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, భార్గవ్‌రెడ్డి, వడ్డే గణేష్, రాఘవేందర్, దయాకర్, పగ వెంకటేష్, ప్రకాష్,సందీప్, ధనూష్‌రెడ్డి, సాయి, శివ, తెలుగు కుమార్, రఘునాథ్‌రెడ్డి, రాజు, రవి, జయసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ మద్ధతు అభ్యర్థి గెలుపుతోనే నర్సాయపల్లి సమగ్రాభివృద్ధి

- ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే, ఎంపి, కాంగ్రెస్ అగ్రనేతల సహకారంతో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషిచేస్తాం
- ప్రజలకు మౌళిక వసతుల కల్పన, సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ మద్ధతు అభ్యర్థినీ కొత్త జ్యోతిపాండుగౌడ్‌ను గెలిపించాలి
- నర్సాయపల్లి కాంగ్రెస్ మద్ధతు సర్పంచ్ అభ్యర్థినీ కొత్త జ్యోతిపాండుగౌడ్ నామినేషన్ దాఖలు అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 03): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరాలంటే ప్రజలంతా ఈ సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్ధతు అభ్యర్థులను సర్పంచ్‌లుగా గెలిపించాలని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డిల సహకారంతో మాడ్గుల మండలం నర్సాయపల్లితో పాటు అన్ని గ్రామ పంచాయతిల నిరుపేదలందరికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేలా కృషిచేస్తామని ఆయన పేర్కొన్నారు. నర్సాయపల్లి గ్రామపంచాయతి కాంగ్రెస్ మద్ధతు సర్పంచ్ అభ్యర్థినీగా బుధవారం మాడ్గుల మాజీ ఎంపిటిసి, కె.పి. డెవలపర్స్ అధినేత సతీమణి కొత్త జ్యోతిగౌడ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈమేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, తన అభ్యర్థిత్వాన్ని ప్రతిపాధించిన కడారి జంగయ్యయాదవ్‌లతో కలిసి ఆమె నామినేషన్ పత్రాలను కొల్కులపల్లి రైతువేదిక క్లస్టర్‌లో సంబంధిత అధికారులకు అందజేశారు. అనంతరం ఏఎమ్‌సి మాజీ చైర్మన్ మాట్లాడుతూ నర్సాయపల్లి సమగ్రాభివృద్ధిని కాంక్షించి ప్రజలంతా కాంగ్రెస్ మద్ధతు సర్పంచ్ అభ్యర్థినీ కొత్త జ్యోతిపాండుగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా సర్పంచ్ అభ్యర్థినీ జ్యోతిపాండుగౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం, కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎంపి, ఎమ్మెల్యేలు ఉన్నందున నిధులు మంజూరుచేయించి నర్సాయపల్లి గ్రామంలో నెలకొన్న ప్రజాసమస్యల శాశ్వత పరిష్కారానికి శాయశక్తులా కృషిచేస్తామని తెలిపారు. ప్రజలంతా ఈ ఎన్నికల్లో తనను సర్పంచ్‌గా గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీ అగ్రనేతల సహ కారంతో సమస్యలు లేని గ్రామంగా నర్సాయపల్లిని తీర్చిదిద్దుతామని ఆమె పేర్కొన్నారు.

## అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

“మీర్ పేట్ కార్పొరేషన్ 36వ డివిజన్‌లో భక్తి వాతావరణం”





బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03):మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 36వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు.అయ్యప్ప స్వామి భక్తి మనసును పవిత్రం చేస్తుందినీ ఎమ్మెల్యే సబితా అన్నారు.అయ్యప్ప స్వామి ఆశీస్సులు భక్తులందరికీ ఉండాలని ఆకాంక్షిస్తూ,భక్తి మార్గం మనసును శుద్ధి చేసేది,సమాజాన్ని శాంతి%-%సౌఖ్యాలతో నింపేది అని పేర్కొన్నారు.హరిహరసుతుడైన అయ్యప్ప స్వామిపై భక్తుల ప్రేమ, భక్తి అపారమని, ప్రతి సంవత్సరం జరిగే అయ్యప్ప పూజలు సమాజంలో ఆధ్యాత్మికతను, శాంతిని, ఐక్యతను పెంపొందిస్తాయని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజానాయకులు,ఈ పూజా కార్యక్రమంలోదిండు రాజు గౌడ్, అర్కల భూపాల్ రెడ్డి, అర్కల కామేష్ రెడ్డి,దిండు శంకర్ గౌడ్, మదారి రమేష్, జిల్లా విజయ్,లక్ష్మణ్ ముదిరాజ్, రాజ్‌కుమార్, సిద్దాల అంజయ్య,గోపి యాదవ్, ప్రభాకర్ రెడ్డి,మహేశ్వరం నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ సిల్వేరి సాంబశివ పాల్గొన్నారు.

## నార్సింగిలో రాష్ట్ర ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి నాయకులు



గండిపేట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03)హిందూ దేవి దేవతల పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ ను దహనం చేసిన నార్సింగి బిజెపి నాయకులు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వైయస్సార్ చౌరస్తాలో బుధవారం నార్సింగి బిజెపి అధ్యక్షుడు మొండె నాగేష్ యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి హిందూ దేవి దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ దేవి దేవతల పైన అనుచిత వ్యాఖ్యలు చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి కి తగదని హెచ్చరించారు. బాధ్యతారహితమైన పదవిలో ఉండి ఒక వర్గం మెప్పు కొరకు హిందువులపై వివక్ష చూపడం మానుకోవాలని హెచ్చరించారు. ముఖ్యమంత్రి పద్ధతి మార్చుకోకపోతే హిందువుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దిద్దాల లక్ష్మీనారాయణ, మాజీ అధ్యక్షుడు చిక్కిరి బిక్షపతి యాదవ్ గోవింద్ గారి శివరాజ్, జైపాల్ రెడ్డి, బ్రహ్మచారి, మాధురి ,అనిల్ కుమార్, కావలి సురేందర్ ,పత్తి అరవింద్ ,ధార రాజ్ కుమార్ ,భోగి గణేష్, చెన్నయ్య, కృష్ణ, జయదీప్ రాజ్, మామిడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### కొందుర్గు మండలంలో సర్పంచ్‌కు 70, వార్డు సభ్యులకు 423 మంది పోటీ

కొందుర్గు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 03): స్థానిక ఎన్నికల్లో భాగంగా మొదటి విడితలో నిర్వహిస్తున్న సర్పంచ్ ఎన్నికల్లో బుధవారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం కొందుర్గు మండలంలో 19 మంది సర్పంచ్‌లకు గాను 70 మంది, 156 వార్డులకు సంబంధించి 423 మంది ఎన్నికల బరిలో ఉన్నట్లు ఎంపిడివో అనురాధ తెలిపారు. మండల పరిధిలోని 22 గ్రామ పంచాయితీలకు గాను పాత ఆగిర్యాల, లక్ష్మీదేవునిపల్లి, చెర్కుపల్లి గ్రామాలకు సంబంధించి సర్పంచ్‌కు, వార్డు సభ్యులకు ఒక్కో నామినేషన్లు దాఖలు కావడంతో, ఆ మూడు గ్రామాలు ఏకగ్రీవం కానున్నాయి.

## 200వ జ్ఞానమాల కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్‌కు

# కీసర అంబేద్కర్ సంఘం ఆహ్వానం



**కీసర,మేజర్ న్యూస్ (డిసెంబర్,3):**
కీసర మండలంలో సామాజిక విజ్ఞాన చైతన్యానికి చిరునామాగా నిలుస్తున్న డా.బీఆర్. అంబేద్కర్ 200వ జ్ఞానమాల కార్యక్రమం నిర్వహణకు జిల్లాలోని కీసర మండల అంబేద్కర్ సంఘం ముమ్మరంగా సిద్ధమవుతోంది.

ఈ నెల 7న జరగనున్న 200వ జ్ఞానమాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ, సంఘం ప్రతినిధులు మేడ్చల్%-%మల్కాజ్‌గిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా ఆహ్వానించారు.

సంఘం మండల అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, మండల ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆహ్వాన కార్యక్రమం, రాజకీయ, సామాజిక, ప్రజా సంఘ నాయకుల సమక్షంలో జరిగింది.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బెలిదే రమేష్ గుప్తా, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ బక్కని నర్సింగ్ రావు, గోధుమకుంట గ్రామ మాజీ ఎంపీటీసీ మంచాల ప్రవీణ్ కుమార్, కీసర గ్రామ మాజీ ఉపసర్పంచ్ తటాకం లక్ష్మణ్ శర్మ, సంఘం ఉపాధ్యక్షులు బక్కని కుమార్, సంయుక్త కార్యదర్శి కట్ట శంకరయ్య, మాజీ ఉపాధ్యక్షులు బంటు శ్రీనివాస్, సంఘ నాయకులు కానుకుర్తి ఋషిక్ తదితరులు పాల్గొని, కార్యక్రమ విజయానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

అంబేద్కర్ ఆశయాల వ్యాప్తి, సామాజిక సమానత్వ భావన బలోపేతం, దళిత యువత%-%విద్యార్థుల్లో విద్యా, విజ్ఞాన చైతన్యం పెంపొందించే లక్ష్యంతో 200వ జ్ఞానమాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. విజ్ఞానమే సమాజ వికాసానికి నిజమైన ఆయుధమని, విద్యతోనే సామాజిక పరివర్తన సాధ్యమని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# పెద్దేముల్ మండలం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట లాంటిది...

- మండలంలో పెద్ద ఎత్తున సర్పంచ్‌లు గెలువబోతున్నారు
- రుద్రారం మైపాల్‌రెడ్డిని అభినందించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి



రుద్రారం సర్పంచ్ అభ్యర్థి ఉప్పరి పద్మ



పెద్దేముల్ మండల రుద్రారం సర్పంచ్ ఉప్పరి పద్మ ఏక గ్రీవం కావడంతో సన్మానం చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 04):**
పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీకి కంచుకోట లాంటిదని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి అన్నారు. బుదవారం పెద్దేముల్ మండల రుద్రారం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఉప్పరి పద్మ ఏక గ్రీవం సర్పంచ్ కావడంతో తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పి. లక్ష్మారెడ్డి, జిల్లా యువ నాయకుడు రుద్రారం మహిపాల్‌రెడ్డి, తట్టెపల్లి పీఏసీఎస్ డైరక్టర్ ఉప్పరి మల్లెశంతో పాటు పలువురు నాయకులకు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి అభినందించారు. రుద్రా మం మైపాల్ రెడ్డి శ్రమ ఎన్నడు మరువలేనిదని పలువురు నాయకులు, కార్యకర్తలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతురెడ్డి ఏ పథకం తీసుకోచ్చిన పేదలకు ఆదుకొవాలన్న ఉద్దెశంతో పనిచేయడం జరుగుతుందన్నారు. పెద్దేముల్ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలువబోతున్నారన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణి చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పాలనను ప్రతి ఒక్కరు ఆశిర్వదించాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి కోరారు.

ఆర్థిక పరిస్థితి బాగులేకున్న ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యాంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందన్నారు.ప్రతి మహిళలకు నాణ్యమైన చీరలు అందిచాలని ప్రభుత్వం సంకల్పించిదన్నారు. సీఎం రేవంతురెడ్డి ఏ పథకం తీసుకోచ్చిన అతివలకు పెద్ద పీఠం వేయడం జరుగుతుందని తెలిపారు. గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్ల పథకాల్లోను వారికే ప్రాదాన్యం ఇస్తున్నారని స్పష్టం చేవారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు దోడ్డు బియ్యం పంపిణి చేస్తే కాంగ్రెస్ పాలనలో దేశంలో ఎక్కడ లేని విదంగా పేదలకు సన్న బియ్యం అందచేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యంత్రి రేవంతురెడ్డి అయిన తరువాత మొదటి సంతకం ఉచిత బస్సుపై చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరు ఆశిర్వదించాలని కోరారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను చూసి బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పరి ఎల్లప్ప, ఉప్పరి వీరేశం, రాములు స్వామితో పాటు తదితరులు పాల్గోన్నారు.

# దాతల సహకారం మరువలేనిది

**దోమ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 03):** దోమ మండలం కస్తూరీభా గాంధీ బాలికల విద్యాలయం లోస్పెషల్ ఆఫీసర్ శైలజ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాఠశాలకు దాతలు ఆర్యన్ రాజ్ పుట్ మరియు దీపన్ భూపతి సామాజిక సేవకురాలు అనిత నిఖిత ప్రోత్సహంతో సుమారు రూ.80 వేలువిలువ గల వాలిబాల్, సెటిల్ కోర్టు పోల్స్, స్పోర్ట్స్ మెటీరియల్, మరియు స్టడీ మెటీరియల్, స్టేషనరీను అందజేశారు. విద్యార్థులు బాగా చదివి మంచి స్థాయిలో ఉండాలని తెలియజేశారు.క్రీడలు విద్యార్థులు శారీరకంగా, మానసికంగా, ఎదగడంతో పాటు క్రమశిక్షణకు దోహదం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గ్యామా, నాయబ్ తహసీల్దార్ నర్సింలు, మండల విద్యాధికారి వెంకట్, ఎస్సై వసంత్ జాదవ్, గండిపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు



సర్,కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాండూరు మండలంలో ఐదు గ్రామపంచాయతీ ఏకగ్రీవం...

### అధికారికంగా ప్రకటన వెల్లువడమే తరువాయి



వీరారెడ్డిపల్లి సర్పంచ్ పురుషోత్తం రెడ్డి



పటేల్ విజయ్ కుమార్, చిట్టి ఘనపూర్ సర్పంచ్



రాజ్ కుమార్ కరన్ కోట్ సర్పంచ్

**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్( డిసెంబర్ 03) :**-సాధారణ ఎన్నికల్లో భాగంగా గ్రామపంచాయతీ ఎన్నికలలో మండల పరిధిలోని కరన్ కోట్ ( రాజ్ కుమార్ సర్పంచ్) ఏకగ్రీవం, చిట్టి ఘనపూర్ విజయ్ పటేల్ సర్పంచ్ ఏకగ్రీవం, బిజ్వార్ సర్పంచ్ ఏకగ్రీవం,పర్వతపూర్ గ్రామ సర్పంచ్ ఏకగ్రీవం, వీర రెడ్డి పల్లి సర్పంచ్ పురుషోత్తం రెడ్డి ఏకగ్రీవం, రాంపూర్ మీ తండా సర్పంచ్ వెంకట్రెడ్డి ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రక టించారు. కలెక్టర్ జిల్లా ఎన్నికల పరిశీలకుల నుండి ఆదేశాలు రాకపోవ డంతో అధికారిక ప్రకటన వెల్లువడవలసి ఉంది.

## బ్రహ్మణపల్లి గ్రామ సర్పంచ్ పదవి ఏకగ్రీవం

**దోమ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03):**



దోమ మండలపరిధిలోని బ్రహ్మణపల్లి పెద్ద తండా గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవి ఏకగ్రీవంగా ఖరారైం ది. సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులందరినీ కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బ్రహ్మణ పల్లి పెద్ద తండా పంచాయతీలో కాం గ్రెస్ పార్టీ అభ్యర్థి అయినటువం టి నేనవత్ సురేఖభర్త రవికి మరియు ఉప సర్పంచ్ జరుప్లా రమేష్‌కి గ్రామ పెద్దలు మరియు యువకులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి, ఎన్నికలు అవసరం లేకుండా స్వచ్ఛందంగా సర్పంచ్‌గా ఎంపిక చేయడంతో పాటు 8 మంది వార్డు సభ్యుల ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏకగ్రీవానికి సహకరించిన పెద్ద తండా గ్రామపంచాయతీ ప్రజలకు సర్పంచ్ ధన్యవాదాలు తెలిపారు.

## పంచాయతి ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేల ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలి

### - వికారాబాద్ జిల్లా ఎన్నికల పరిశీలకులు షేక్ హష్మీన్ బాష



పెద్దేముల్ మండల మన్‌సాన్‌పల్లి క్లష్టర్‌లో నామినేష పక్రియను తెలసుకుంటున్న ఎన్నికల పరిశీలకులు షేక్ హష్మీన్ బాష

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 03):**
గ్రామ పంచాయతి ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించేలా ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని వికారాబాద్ జిల్లా ఎన్నికల పరిశీలకులు షేక్ హష్మీన్ బాష అధికారులకు సూచించారు.బుదవారం పెద్దేముల్ మండల మన్‌సాన్‌పల్లి క్లష్టర్‌లో నామినేషన్ల పక్రీయను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అసిస్టేంట్ కలెక్టర్ హర్ష చౌదరిలతో కలసి వికారాబాద్ జిల్లా ఎన్నికల పరిశీలకులు షేక్ హష్మీన్ భాష పరిశీలించారు.ఈ సందర్భంగా క్లష్టర్ రిటర్నింగ్ అధికారి మన్‌సాన్‌పల్లి క్లష్టర్‌లోని కొండాపూర్, చైతన్యనగర్, మదనంతపూర్, దుగ్గాపూర్ గ్రామ పంచాయతీలకు సంబందించిన నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని పరిశీలకుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగ రిటర్నింగ్ అధికారులతో ఉద్దెశించి మాట్లాడుతూగ్రామ పంచాయతి ఎన్నికలు సజావుగా నిర్వహించే క్రమంలో నామినేషన్ల పక్రియలోఎలాంటి తప్పులు, పోరపాట్లు లేకుండా చుడాలన్నారు.నామినేషన్ల పత్రాలను జాగ్రతగ భద్రపరుచాలని సూచించా రు. గ్రామ పంచాయతి సర్పంచ్, వార్డు సభ్యుడు ఒకటే నామినేషన్ వచ్చినప్పటికి ఏక గ్రీవం అని ప్రకటించకుండా నిబందనలకు అనుగునంగా రిటర్నింగ్ అధికారులు మెదలు కోవాలని సూచించారు.

# సర్పంచ్‌గా గెలిపిస్తే పల్గుతాండ సమగ్రాభివృద్ధికి పాటుపడతా..

- **పల్గుతాండ సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేసిన జటావత్ పార్వతిశర్మనాయక్**

**మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 03):** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ మారుమూల గిరిజనతాండలు, గ్రామాల అభివృద్ధిరి పెద్ద పీట వేస్తున్నదని కాంగ్రెస్ మద్ధతుతో మాడ్గుల మండలం పల్గుతాండ గ్రామపంచాయతి సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉంటున్న పడమటితాండకు చెందిన కాంగ్రెస్ సీనియర్‌నేత జటావత్ శర్మనాయక్ సతీమణి జటావత్ పార్వతి అన్నారు. తనను సర్పంచ్‌గా గెలిపిస్తే కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డిల సహకారంతో పల్గుతాండ గ్రామపంచాయతి పరిధిలోని పడమటితాండ, జంగవాల్యతాండలకు రహదారుల అభివృద్ధితో పాటు అర్హులందరికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషిచేస్తానని పేర్కొన్నారు. ఈమేరకు తన భర్త శర్మనాయక్, తనను సర్పంచ్ అభ్యర్థినీగా ప్రతిపాధించిన జటావత్ పాండునాయక్‌లతో కలిసి ఆర్కపల్లి క్లస్టర్‌లో ఆమె సర్పంచ్ అభ్యర్థిత్వానికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ గ్రామపంచాయతి సమగ్రాభివృద్ధి, సమస్యల పరిష్కారానికి ప్రజలంతా తనను సర్పంచ్‌గా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.





## తాండూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ దాడులు...

- **లంచం తీసుకుంటూ పట్టుబడిన ఇంచార్జ్ సబ్ రిజిస్టర్.**
- **ఏసీబీ దాడుల్లో ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ తోపాటు ఇద్దరు రైటర్లు అరెస్ట్**
- **అవినీతికి నిలయంగా మారిన తాండూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం**

**తాండూరు,మేజర్ న్యూస్(డిసెంబర్ 03):**

వికారాబాద్ జిల్లా తాండూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో బుధవారం నాడు ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ తోపాటు ఇద్దరు రైటర్లను అరెస్ట్ చేశారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా రేంజ్ ఏసీబీ,డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపిన వివరాల మేరకు తందూరీ ప్రాంతానికి చెందిన ఒక వ్యాపారి తనకి చెందిన భూమిని 11 డాక్యుమెంట్లుగా చేసి కుటుంబ సభ్యులతోపాటు విక్రయ దారులకు రిజిస్ట్రేషన్ చేయాలని తాండూరు సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని సంప్రదించారు. దీనిని అలసుగా తీసుకొని ఇంచార్జ్ సబ్ రిజిస్టర్‌గా పనిచేస్తున్న సాయి కుమార్ ఏదో ఒంకలు పెడుతూ బ్రేక్ వేశారు. దీంతో కార్యాలయం ముందు ఉన్న డాక్యుమెంట్ రైటర్‌గా పనిచేస్తున్న వారిని సంప్రదించారు. వారు సబ్ రిజిస్టర్ కు 16,500 ఇవ్వాలని ఒప్పందం చేసుకున్నారు. దీంతో బాధితులు ఏసీబీ అధికారులను సంప్రదించారు.


అవినీతికి పాల్పడిన కార్యాలయం దృశ్యం.

ఏసీబీ అధికారులు పక్కాగా వేసిన ప్లాన్ ప్రకారం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో దాడులు చేయడంతో అవినీతి బండారం బయట పడింది. దీంతో ఇంచార్జ సబ్ రిజిస్టర్ సాయి తోపాటు డాక్యుమెంట్ రైటర్లు ఐన అశోక్, సాయిలను అరెస్టు చేసినట్లు డీఎస్పీ ఆనంద్ కుమార్ వెల్లడించారు.

## అధికార పార్టీ దివ్యాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండు రంగారెడ్డి**



**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03) :** కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండు రంగారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రస్తుతం ఇస్తున్న పింఛన్‌లను పెంచుతామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తుతం దాని ఊసే ఎత్తడం లేదన్నారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అయినా పింఛన్ పెంపు లేకపోగా ఉన్న పింఛన్‌లు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం దివ్యాంగులకు తక్షనమే రూ. 6 వేల పింఛన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఆనంతగిరిలో సందర్శకులకు వసతులను మరింతగా మెరగుపరచాలి

### ముఖ్య అటవీ సంరక్షణాధికారి, చార్మినార్ సర్కిల్ ప్రియాంకా వర్ఘీస్


నందీ ఘాట్ వద్ద పనులను పరిశీలిస్తున్న ముఖ్య అటవీ సంరక్షణాధికారి, చార్మినార్ సర్కిల్ ప్రియాంకా వర్ఘీస్, పక్కన డిఎఫ్ఓ జ్ఞానేశ్వర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03):** వికారాబాద్ జిల్లాలో గల 2024-25 సంవత్సరానికి సంబంధించిన ప్లాంటేషన్‌లను అనంతగిరి ఎకో-అర్బన్ పార్క్‌లో గల చేపట్టిన పనులను ముఖ్య అటవీ సంరక్షణాధికారి, చార్మినార్ సర్కిల్ ప్రియాంకా వర్ఘీస్ తనికీ చేశారు. అలాగే ధారూర్ రేంజ్ పరిధిలోని రుద్రారం రిజర్వు ఫారెస్ట్ లోని 10 హెక్టార్ల ఎస్.ఎం.ఎం. ప్లాంటేషన్, వికారాబాద్ రేంజ్ పరిధిలోని అనంతగిరి అర్బన్ పార్క్ లోని వాచ్ టవర్ గెజిబో పనులను పరిశీలించారు. ఆనంతగిరి లో సందర్శకులకు వసతులను మరింతగా మెరగుపరచాలని సూచనలు చేశారు. ఇందులో వికారాబాద్ జిల్లా అటవీశాఖ అధికారి జి. జ్ఞానేశ్వర్, వికారాబాద్ రేంజ్ అధికారి కె. శ్యామ్ కుమార్, ధారూర్ రేంజ్ అధికారి బి. రాజేందర్, సంబంధిత సెక్షన్ అధికారులు బీట్ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం...



**మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 3):** ప్రపంచ వికాలాంగుల దినోత్సవం సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని ప్రాథమిక ప్రాఠశాలలో మాజీ కౌన్సిలర్ రామక్రిష్ణారెడ్డి వికలాంగులైన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ వికలాంగు లు అన్ని రంగాల్లో ప్రతిభను చాటుతూ ముందుకు సాగుతున్నారని, వారికి సరైన సహకారం అందిస్తే అందరితో సమానంగా ముందుకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు శ్రవణ్‌కుమార్, గంగాధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ ఆర్థిక నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి...

- **మేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవింద రెడ్డి**
- **సైబర్ నేరాల పట్ల శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో విద్యార్థిని లకు అవగాహన సదస్సు**
- **వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దు**
- **సైబర్ నేరాల పిర్యాదు కోసం హెల్ప్ లైన్ 1930 కాల్ చేయాలి**




**మేడిపల్లి ,మేజర్ న్యూస్( డిసెంబర్ 03):** సైబర్ నేరాల పట్ల విద్యార్థినిలు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని మేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవింద రెడ్డి తెలిపారు. రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు బుధవారం పీర్జాదిగూడ శ్రీ చైతన్య బాలికల జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలు వాటి నివారణపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అనవసరమైన ఫోన్ కాల్స్ వస్తున్న నేపథ్యంలో ప్రజలు,యువతి, యువకులు ఉక్కిరి బిక్కిరి కాకుండా ఆందోళన కు గురికాకూడదని అన్నారు. ముఖ్యంగా సైబర్ నేరస్థులు ఎంచుకునేది ఆధార్ కార్డు, పాన్ కార్డు నంబర్లు బ్యాంక్ వ్యక్తిగత పాస్వర్డ్, ఓటీపీలను ఎంచుకోవడం జరుగుతుందని తెలిపారు. అపరిచిత వ్యక్తులకు సమాచారం ఇవ్వకుండా మొబైల్స్‌కి వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. అనుమానం వచ్చిన లింక్స్‌ని ఓపెన్ చేయకుండా ఉండటమే ఉత్తమమని అన్నారు. నేటి యువత మాదకద్రవ్యాలు, సైబర్ నేరాల పట్ల జాగ్రత్త గా ఉంటూ వారి ఉజ్వల భవిష్యత్తుపై దృష్టి సారించాలని ఒక వేళ సైబర్ ఆర్థిక నేరాలకు గురైనట్లయితే వెంటనే సైబర్ హెల్ప్ లైన్ 1930 కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించడంతో సైబర్ మోసగాళ్ళ యొక్క బ్యాంకు ఖాతాలను సీజ్ చేయడంతో పాటుగా మోసపోయిన నగదును రికవరీ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ గోవిందరెడ్డి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నర్సింగరావు మేడిపల్లి పోలీస్ సిబ్బంది, శ్రీ చైతన్య బాలికల కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్, అధ్యాపకులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



# మేడ్చల్ మున్సిపాలిటీలో బీజేపీ నిరసన

# సీఎం దిష్టి బొమ్మ దహనం...



**మేడ్చల్, డిసెంబర్ 3 (మేజర్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ మేడ్చల్ మున్సిపాలిటీ విభాగం బుధవారం భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది. మున్సిపల్ భాజపా అధ్యక్షురాలు జెల్లీ శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ముఖ్యమంత్రి దిష్టి బొమ్మను దహనం చేసి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశాయి. ఈ నిరసనతో మేడ్చల్ పట్టణంలో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

ఈ సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీ కేంద్రంగా భాజపా నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,.. "ముఖ్యమంత్రి హిందూ దేవుళ్ళు, హిందూ మత విశ్వాసాలను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం అత్యంత అనుచితమైనది. ఇటువంటి మాటలు ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయి. సమాజంలో మతపరమైన విభజనకు కారణమయ్యే వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోవాలి" అని వారు స్పష్టం చేశారు.

"రాష్ట్రంలో హిందూ సమాజాన్ని లక్ష్యంగా చేసుకుంటూ చేసిన మాటలు అహంకారపూరితంగా ఉన్నాయి. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం దేవతామూర్తులను, విశ్వాసాలను వాడటం బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నవారికి శోభనీయంకాదు. హిందూ దేవుళ్ల జోలికొస్తే స్పందించకుండా ఉండేది లేదు. ప్రభుత్వాధినేతగా ఉన్న ముఖ్యమంత్రి ప్రజల విశ్వాసాలను గౌరవించేలా వ్యవహరించాలి" అని నాయకులు హెచ్చరించారు.

నిరసన కార్యక్రమంలో జిల్లా స్థాయి నుంచి మున్సిపల్ స్థాయి వరకు అనేక మంది భాజపా నేతలు పాల్గొన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి, ఎల్లంపేట్ జగన్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు జాకట ప్రేమ్ దాస్, వంశీ విజయ్, సీనియర్ నాయకులు పాతూరి సుధాకర్ రెడ్డి, మురళి గుప్తా, రాష్ట్ర నాయకులు రాగం అర్జున్ తదితరులు ముఖ్యంగా ఈ నిరసనలో పాల్గొని ప్రసంగించారు.

అలాగే జిల్లా నాయకులు లవంగ శ్రీకాంత్, రాఘవ రెడ్డి, వంశీధర్ రెడ్డి, మున్సిపల్ నాయకులు మైసరి రాజు, సర్వేశ్వర్ రెడ్డి, సాయికుమార్, మహిళ నాయకులు కృష్ణ ప్రియ, అనిత, నరేందర్, ఈశ్వర్, వెంకటేష్, గౌలికర్ మహేష్, జాకట బాబు రాజ్, ఎన్. శ్రీనివాస్ గౌడ్, మహేందర్, మహేష్, నికిల్ తదితర అనేక మంది నాయకులు పాల్గొని తమ నిరసనను రాజకీయపరంగా, సామాజికపరంగా గట్టిగా వినిపించారు.

# సర్పంచుగా దీవించండి..

# గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా...



● గ్రామ ప్రజల రుణం తీర్చుకుంటా... ● జిన్ గుర్తి గ్రామ బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి శరణ్ స్వామి

**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్(డిసెంబర్ 03):** తాండూరు మండలం జిన్ గుర్తి గ్రామానికి చెందిన విద్యావంతుడు జినుగుర్తి సర్పంచ్ అభ్యర్థి చరణ్ సామిని సర్పంచిగా గెలిపించాలని ప్రజల ను కోరారు.గ్రామ నిరుద్యోగ యువత కు చేదోడు వాదోడుగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. గ్రామంలో నిరుద్యోగ యువతీ యువకులకు జాబు మేళ ద్వారా ఉపాధి కల్పన కల్పిస్తానన్నారు.పై చదువులు చదువుకునే ఆర్థిక స్తోమత లేని నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు చేదోడు వాదోడుగా ఉంటానని అన్నారు. గ్రామంలోని మహిళలకు గృహిణిలకు ఉపాధి కొరకు ఉచిత ఉచిత శిక్షణ ఇప్పిస్తానని అన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కకుటుంబంనికి ఐదు లక్షల బీమా కల్పిస్తానని భరోసా ఇచ్చారు.గ్రామంలో పరిశుభ్రత మంచినీటి సౌకర్యం విద్యుత్ దీపాలు గతంలోని స్వచ్ఛంతంగా చేపట్టినట్లు ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. గ్రామంలో రైతులకు భూముల సమస్యలు ఉంటే న్యాయ నిపుణులచే సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.గ్రామ అభివృద్ధి దిశగా కొనసాగించేందుకు నాకు అవకాశం కల్పించాలని ఆయన గ్రామ ప్రజలను, యువకులను కోరారు.




# తూము కుంట ప్రాథమిక పాఠశాలలో

# ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలు

**శామీర్‌పేట,మేజర్ న్యూస్ (డిసెంబర్, 3):** ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం తూము కుంట, శామీర్‌పేట మండలంలోని ప్రాథమిక పాఠశాల భవిత కేంద్రం వేదికగా దివ్యాంగ విద్యార్థుల కోసం ప్రత్యేక వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు ఆటల పోటీలు నిర్వహించగా, గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేసి అభినందించారు. ప్రధానోపాధ్యాయు లు డి. వేణు మాట్లాడుతూ,.. "దివ్యాంగత లోపం కాదని, ప్రత్యేక ప్రతిభకు మరో రూపమని" అన్నారు. పిల్లలను సామర్థ్యాల కోణంలో గుర్తించి ప్రోత్స హించాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తూము కుంట జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. చంద్రశేఖర్, సమగ్ర విద్యా వనరుల ఉపాధ్యాయురాలు ఐఈఆర్టీపీ కళ్యాణి, ఉపాధ్యాయులు ఆకుల సత్యం, జయశ్రీ, మంజుల, రాంబాబు, స్వప్న, జయ శ్రీ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మేడ్చల్‌లో మహా శివలింగానికి

# భక్తుల ఘన స్వాగతం...



**మేడ్చల్,మేజర్ న్యూస్, (డిసెంబర్, 3):** వందలాది మైళ్ల దూరం నుంచి భక్తుల పూజల మధ్య తెలంగాణ మీదుగా ప్రయాణిస్తున్న మహా శివలింగ యాత్ర బుధవారం రోజు మేడ్చల్ పట్టణానికి చేరుకుంది. మేడ్చల్ నుంచి యాత్ర ముందుకు సాగుతున్న క్రమంలో స్థానిక ప్రజలకు మహా శివలింగ దర్శన భాగ్యం లభించడంతో పట్టణమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా మేడ్చల్ జ్యోతి స్వరూప సంఘం పెద్దలు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించి మహాశివలింగానికి స్వాగతం పలికారు. సంఘం తరఫున పంతులు కృష్ణమూర్తి, చెరువుకొమ్ము శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ మురళీధర్ గుప్తా, సుదాకర్ రెడ్డి, మైసరి రాజు, శ్రీకాంత్, వంశీ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. శివనామ స్మరణ, డప్పు వాయిద్యాలు, మంగళ హారతుల మధ్య భక్తులు శివలింగానికి పూలతో అభిషేకం చేస్తూ హృదయపూర్వక స్వాగతం తెలిపారు. ప్రముఖులు, సంఘ పెద్దలు స్వయంగా ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి భక్తిభావాన్ని చాటుకున్నారు.మహా శివలింగ యాత్ర మేడ్చల్ మీదుగా సాగడం తమకు దక్కిన మహద్భాగ్యమని భక్తులు పేర్కొన్నారు. ఈ దివ్య దర్శనం, స్వాగత ఘట్టం పట్టణ ప్రజల మనసుల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతుందని స్థానికులు కొనియాడారు. భక్తుల జయజయధ్వానాల మధ్య యాత్ర తదుపరి ప్రాంతాల వైపు కొనసాగింది.

# సీఎం మాటలను వక్రీకరించడం దుర్మార్గం

## బీజేపీ తీరుపై వజ్రేష్ యాదవ్ ఆగ్రహం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్, 03):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను బీజేపీ నాయకులు కావాలనే మతంతో ముడిపెట్టి వక్రీకరించారని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డీసీసీ ప్రెసిడెంట్ తోటకూర వజ్రేష్ యాదవ్ తీవ్రంగా మండిపడ్డారు. బుధవా రం ఆయన మీడియాతో మాట్లాడుతూ,.. కాంగ్రెస్ పార్టీ అంతర్గతంగా అభిప్రాయ భేదాలపై సీఎం చేసిన ప్రస్తావనను వక్రీకరించి ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొట్టేలా బీజేపీ వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. హిందూ దేవుళ్ళు, దేవతలను కించపరిచేలా ముఖ్యమంత్రి ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని ఆయన స్పష్టం చేశారు. హిందూ దేవతల్లోనే భావ వైవిధ్యం ఉందని ఉదాహరణగా చెబుతూ, కాంగ్రెస్ పార్టీలోని నేతల అభిప్రాయాలు కూడా ప్రతి విషయంలో ఒకేలా ఉండకపోవచ్చన్నదే సీఎం మాటల సారాంశమని వివరించారు.

సంస్కారం, మత సామరస్యం పాటించే నాయకుడైన సీఎం తెలంగాణలోని పలు ప్రముఖ దేవాలయాలను సందర్శించారని, సర్వమతాల పట్ల ఆయనకు సమాన గౌరవ భావన ఉందని వజ్రేష్ యాదవ్ వెల్లడించారు. అయినా బీజేపీ వ్యాఖ్యలను దుష్ప్రచారంగా మార్చి సమాజాన్ని విభజించే కుట్రలకు పాల్పడటం దురదృష్టకరమన్నారు. మత రాజకీయం పక్కనపెట్టి తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర స్థాయిలో ఉన్న బీజేపీ ఎంపీలు కూడా కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఉపయోగపడే కార్యాచరణతో ముందుకు సాగాలని, అభివృద్ధి అంశాలపై సానుకూల చర్చ జరగాలని సూచించారు. రాష్ట్ర ప్రగతి, మత సామరస్యం, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, సీఎం మాటలను వక్రీకరించి రాజకీయ లబ్ధి పొందాలన్న ప్రయత్నాలను తెలంగాణ ప్రజలు తిప్పికొడతారని వజ్రేష్ యాదవ్ హెచ్చరించారు.

# ప్రూ్కట్‌ని కేంద్రాన్ని పరిశీలించిన ఎన్నికల అధికారి ఎంపీడీవో కుసుమ మాధురి

ఆమనగల్లు మేజర్ న్యూస్ (డిసెంబర్ 03) గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా బుధవారం రిటర్నింగ్ అధికారులు నామినేషన్ల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆమనగల్లు పట్టణంలోని ఎమ్మార్సీ భవనంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో రిటర్నింగ్ అధికారి చందూలాల్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డి నిర్వహించిన ప్రూ్కట్ ని మండల ఎన్నికల అధికారి ఎంపీడీవో కుసుమ మాధురి పరిశీలించారు.



# ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ప్రభుత్వం మర్చిపోయింది : ఎమ్మెల్యే



బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03): ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దివ్యాంగులకు ట్రై%-%సైకిళ్ల పంపిణీ చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పలువురు దివ్యాంగులకు ట్రై%-%సైకిళ్లను అందజేస్తూ మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచం గుర్తుంచుకున్న రోజు ప్రభుత్వం మాత్రం మర్చిపోయిందినీ సబితా రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..
ప్రతి సంవత్సరం డిసెంబర్ 3న నిర్వహించే అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం, వికలాంగుల సామాజిక, వైద్య, ఆర్థిక, విద్యా రంగాల్లో సాధికారతను ప్రోత్సహించే కీలక దినం అని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని గుర్తుచేశారు. అయితే, ఈసారి రాష్ట్ర ప్రభుత్వం ఈ ముఖ్యమైన దినాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి సోయి లేదు%ౌ% మంత్రులకు సోయి లేదా..అధికారులు కూడ పట్టించుకునే స్థితిలో లేరు,అని ప్రభుత్వం వైఖరిని ఆమె తీవ్రంగా విమర్శించారు. కేసీఆర్ నడిచిన దారినే అభివృద్ధి%ౌ% కాంగ్రెస్ మాట మాటే మర్చిపోయిందినీ,తెలంగాణ ఏర్పాటుకు ముందు దివ్యాంగుల పెన్షన్ రూ.500 మాత్రమే ఉండేదని,తర్వాత సీఎంగా ఉన్న కేసీఆర్ దివ్యాంగుల సమస్యలను పరిగణనలోకి తీసుకుని దశలవారీగా పెంచుతూ రూ.4,000 వరకు పెంచినట్లు సబితా ఇంద్రారెడ్డి గుర్తుచేశారు. అయితే, ఎన్నికల ముందే దివ్యాంగుల పెన్షన్‌ను రూ.6,000 చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని మర్చిపోయిందని, వారి సంక్షేమంపై శ్రద్ధ చూపని ప్రభుత్వాన్ని ఆమె తీవ్రంగా విమర్శించారు. దివ్యాంగుల కోసం గొప్ప మాటలు చెప్పి ఓట్లు తీసుకున్నారు,కానీ వారి కోసం ఒక్క అడుగు కూడ వేయలేదు. అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులుఅర్కల కామేష్ రెడ్డి, మురుకుంట్ల అరవింద్, అరకాల భూపాల్ రెడ్డి,రాజ్‌కుమార్, మాదరి రమేష్, విజయ్, లక్ష్మణ్ ముదిరాజ్,గోపి యాదవ్, విజయలక్ష్మి, ప్రభాకర్ రెడ్డి, రాళ్లబండి కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై మీర్ పేట్ బీజేపీ నాయకుల ఆగ్రహం

- "రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం... నిరసన ధర్నా" - "ముఖ్యమంత్రి హిందూ దేవతలపై అవమానకర వ్యాఖ్యలు చేశారంటూ బీజేపీ క్లస్టర్ 1, 2 నేతల నిరసన"

బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03): మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భారతీయ జనతా పార్టీ క్లస్టర్ల 1 అండ్ 2 అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముఖేశ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల హిందూ దేవతల గురించి చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా బుధవారం మీర్ పేట్ చౌరస్తా వద్ద దిష్టిబొమ్మ దహనం చేసి, నిరసనతో ధర్నా నిర్వహించారు.
ఈ సందర్భంగా అధ్యక్షుడు బిక్షపతి చారి మాట్లాడుతూ...హిందువుల సెంటిమెంట్‌ను దెబ్బతీసేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహంకార పూరితంగా మాట్లాడడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఒక హిందువుగా ఉంటూనే దేవీదేవతలను అవహేళన చేయడం బాధాకరం, అన్నారు. అదే సందర్భంగా ఆయన ఇటీవల జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో సీఎం చేసిన వ్యాఖ్యలను కూడా తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ అంటే ముస్లింలు%-%ముస్లింలు అంటే కాంగ్రెస్ అంటూ సామాజికవర్గాలను రెచ్చగొట్టేలా మాట్లాడటం వల్ల తొలిచిన అసలైన మనస్తత్వం బయటపడిందినీ అన్నారు. ఎం ఐ ఎం సహవాస దోషం వల్లనే హిందూ దేవతల మీదగా మాట్లాడుతున్నారని అనిపిస్తోంది అని వ్యాఖ్యానించారు. "నిరసనలో పాల్గొన్న నేతలు మాట్లాడుతూ..హిందువులు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని,అధికార మైకం తెచ్చిన అహంకారాన్ని ప్రజల ఓట్లతోనే తగ్గించాలనీ,సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని,లేనిపక్షంలో ముఖ్యమంత్రి ఇంటి వద్ద ముట్టడికి సిద్ధమవుతాం అని హెచ్చరించారు. పలు నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు సిద్ధల శ్రీనివాస్, ఇంద్రావత్ రవి నాయక్,





జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, మాజీ కార్పొరేటర్లు గాజుల మధు, ఏ. భీమ్రాజ్, కీసర కృష్ణారెడ్డి, స్థూల ప్రభాకర్, ఉపాధ్యక్షురాలు కుందనం లత, హైందవి రజిని, వరికుప్పల బుచ్చిరాములు, చిల్లంపల్లి రాజశేఖర్, కాశీరాం యాదవ్, బీజేవైఎం నాయకులు రాఘవేందర్ ముదిరాజ్, ప్రదీప్, మనీష్ ముదిరాజ్, మన్యం రవీందర్, రాఘవేందర్ గౌడ్, నిఖిల్ సింగ్, ప్రమోద్, ఆవుల సత్తయ్య, కృష్ణారెడ్డి, ప్రభాకర్ చారి, శ్రీనివాస్ చారి, మురళి చారి, శ్రీనివాస్ రెడ్డి, జయకాంత్, నితిన్, జేడీ పవన్, భరత్, కిట్టు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ వీ ఆర్ కాలనీలో పబ్లిక్ పార్క్ స్థలానికి ముప్పు - "కబ్జా ప్రయత్నాలపై... కమిషనర్‌కు కాలనీవాసుల వినతి"



బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03): అల్మాస్‌గూడ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 126, 127లో ఉన్న ఆర్ వీ ఆర్ కాలనీ 25వ డివిజన్ గతంలో లే-అవుట్ అనుమతుల సమయంలో 1,560 గజాల విస్తీర్ణంలో పబ్లిక్ పార్క్ స్థలం ఓలరక్ చూపించిన ప్రాంతాన్ని ఇప్పుడు కొంతమంది వ్యక్తులు ఇది మా వ్యక్తిగత భూమి అంటూ కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని కాలనీ నివాసితులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పార్క్ స్థలాన్ని కాపాడటంతోపాటు, భవిష్యత్‌లో ఎలాంటి అవాంఛనీయ నిర్మాణాలు జరగకుండా పార్క్ చుట్టూ తక్షణమే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, దానికి అవసరమైన నిధుల మంజూరు చేయాలని కోరుతూ కాలనీవాసులు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి కి బుధవారం విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పబ్లిక్ పార్క్‌ను కాపాడాలి, భవిష్యత్ తరాలకు ఇది అవసరమని కాలనీవాసులు స్పష్టం చేశారు. ఆర్ వీ ఆర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, శంకర్ జీతో పాటు పలువురు కాలనీ పెద్దలు మాట్లాడుతూ..
గతంలో అధికారిక రికార్డుల్లో పార్క్ స్థలం స్పష్టంగా చూపించబడిందని,
ఇప్పుడు వ్యక్తిగత స్వంతం అంటూ కబ్జా చేసేందుకు యత్నించడం అన్యాయం అని,ప్రజావసరాల కోసం ఉంచిన స్థలాన్ని కాపాడటానికి మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లా రెడ్డి, కాలనీ అధ్యక్షులు అశోక్ రెడ్డి, శంకర్ జీ, శ్రీశైలం, అశోక్, యోగేందర్, రామాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఓ యు విద్యార్థుల్లో చరిత్ర..సంస్కృతి అవగాహన పెంపుకు కీలక అడుగు

బడంగ్‌పేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల-తెలంగాణ హెరిటేజ్ శాఖ మధ్య అవగాహన ఒప్పందం





బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03):బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బడంగ్‌పేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, హిస్టరీ విభాగం, తెలంగాణ హెరిటేజ్ డిపార్ట్‌మెంట్ మధ్య అవగాహన ఒప్పందం ( ఎం ఓ యు) కుదిరింది. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సిహెచ్. ప్రసాద్, హెరిటేజ్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు ఆధ్వర్యంలో ఎం ఓ యు ఒప్పందం కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ అవగాహన ఒప్పందంతో విద్యార్థులకు చరిత్ర, సాంస్కృతిక వారసత్వం, పురావస్తు%-%హెరిటేజ్ అంశాలపై లోతైన అవగాహన పెంపొందించడమే కాకుండా, సంయుక్త పరిశోధన కార్యక్రమాలు, ఫీల్డ్ విజిట్లు, అధ్యయనాలు మరింత సులభతరం కానున్నాయని ప్రిన్సిపాల్ తెలిపారు.
కళాశాల%-%హెరిటేజ్ డిపార్ట్‌మెంట్ కలిసి పనిచేయడం వల్ల విద్యార్థుల్లో అకడమిక్ నైపుణ్యాలు, పరిశోధనా దక్షతలు మరింత అభివృద్ధి చెందుతాయని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజ్‌కుమార్, ఎకనామిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చిలుకూరి వెంకట్ రెడ్డి, హిస్టరీ విభాగ అధ్యాపకులు డాక్టర్ కె. వెంకన్న, డాక్టర్ కిషోర్, హెరిటేజ్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పి. నాగరాజు, అసిస్టెంట్ డైరెక్టర్ మల్లు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా ఇరుముడి మహాపడిపూజ

–శబరికొండకు తరలిన మల్కాపూర్ స్వాములు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 3)ః స్వామియే శరణం అయ్యప్పా.... స్వామి శరణం అయ్యప్పా.... అంటూ మల్కాపూర్ వార్డు అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మల్కాపూర్ వార్డులో బుధవారం ఇరుముడి మహాపడిపూజ కార్యక్రమం ఉమాశంకర్‌రెడ్డి గురుస్వామి, సుబ్రహ్మణ్యం గురుస్వామిల ఆధ్వర్యంలో కన్నుల పండువగా జరిగింది. అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తిగీతాలను అలపించారు. అయ్యప్ప స్వాములు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ అయ్యప్ప స్వామిని కీర్తిస్తూ ఇరుముడి మహాపడిపూజ కార్యక్రమం జరిపారు. అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి 18పడి మెట్లకు పూజలు చేసి పడిని కాల్చారు. 41రోజుల పాటు నియమనిష్టలతో పూజలు చేసిన 14మంది అయ్యప్ప స్వాములు శబరిమల కొండకు బయలుదేరారు. అనంతరం స్వాములకు భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో శ్రీచైతన్య కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్, సన్నిధానం గురుస్వాములు జైపాల్, శివకుమార్, సురేష్, ఇంద్రసేనారెడ్డి, మైసూరారెడ్డి, మాజీ సర్పంచ్ శివారెడ్డి, మాజీ ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి, గ్రామస్తులు, మహిళలు, భక్తులు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తలకు విలువ లేదు...

● మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి
● గాజీపూర్– ఓంలానాయక్‌తండాల్లో
● కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 03):** కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తలకు విలువ లేదని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. బుదవారం పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ ఆనందలక్ష్మి – సాయులు గౌడ్, ఓంలానాయక్‌తండాల్లో మాజీ ఎంపీటీసీ సభ్యుడు గెమ్యానాయక్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి గులాబి కాండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ గాజీపూర్‌లో ఆనందలక్ష్మి, వడ్ల నాగమణిలు నామినేషన్‌ను విడ్రాలు చేసుకోని బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో వారికి రోహిత్‌రెడ్డి అభినందించారు. రెండు ఏళ్ల పాలనలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పై విరక్తి చెందిందన్నారు. గ్రామ పంచాయతి ఎన్నికల్లో గెలచిన వారిని నా వాడు అనుకోవడం కాంగ్రెస్ పార్టీకి ఎంత వరకు న్యాయ మన్నారు. ఎన్నో ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు పార్టీలో విలువ లేదన్నారు. ఈ ఎన్నికలె తాండూరు ఎమ్మెల్యే ఓటమికి మెట్లు అన్నారు .పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తప్ప ఇంత వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏలాంటి అభివృద్ధి పనులు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో



పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న మాజీ సర్పంచ్ ఆనందలక్ష్మీ– సాయులు గౌడ్



గాజీపూర్ మాజీ సర్పంచ్ వీరప్ప, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, గాజీపూర్ నాయకులు ముస్తాఫా, రసుల్‌తో పాటు పది మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

# దివ్యాంగులు అన్ని రంగాలలో ముందుండాలి

● జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

**వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 03):** దివ్యాంగులలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకొని పుట్టుకతో వికలాంగత్వం కలిగితే నిరాశ పడకుండ మనో ధైర్యం తో దృడ సంకల్పంతో అన్ని రంగాలలో ముదంజ లో ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. బుధవారము అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మహిళా సమాఖ్య సమావేశము హాలు నందు జిల్లా మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ ఏ ప్రభుత్వమైనా సమాజ అభివ్రుది లో అందరికి సమాన హక్కులు కల్పించి పరిరక్షించే విధంగా అంతర్జీతీయ వికలాంగుల దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. రాజ్యంగా పరంగా ఇచ్చిన హక్కులను సద్వినియోగ పరుచుకొని సమాజ అభివ్రుది లో ముందుకు వెళ్ళాలని ఆకాంక్షించారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రభుత్వం దివ్యాంగుల కు హక్కులను కలిపించడం తో పాటు సమాజంలో వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. దివ్యాంగుల ఆత్మ స్థైర్యం తో ముందుకు వెళ్ళాలని , ప్రభుత్వం అన్ని విదాలుగా కృషి చేస్తుందని తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులు క్రీడలలో గెలుపొందిన విజేతలకు ప్రశంసాపత్రం తో పాటు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ అధికారిని కృష్ణవేణి, మెప్మా రవి కుమార్ ,శిశు సంక్షేమ శాఖ సిబ్బంది , దివ్యాంగులు. తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



సమావేశంలో పాల్గొన్న సిబ్బంది

# మొదటిరోజు మందకోడిగా నామినేషన్లు



తిరుమలాపూర్‌లో..

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03):** కుల్కచర్ల మండలంలో మొదటిరోజు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ మందకొడిగా కొనసాగింది. మండల పరిధిలోని 33 గ్రామ పంచాయతీల పరిధిలో 33 సర్పంచ్ స్థానాలకు 280 వార్డు సభ్యుల స్థానాల ఎన్నికకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయగా అధికారులు బుధవారం నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం చేపట్టారు. కాగా మొదటిరోజు మొత్తం 33 సర్పంచ్ స్థానాలకు 19 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా 280 వార్డు సభ్యులకు గాను కేవలం 25మంది మాత్రమే నామినేషన్లు వేశారు. సర్పంచ్ అభ్యర్థులుగా కామునిపల్లి, పీరంపల్లి, చెల్లాపూర్, బిందెమ్ గడ్డ తండా, సాల్విద్, బొమ్మిరెడ్డి పల్లి, రాంరెడ్డి పల్లి, అల్లాపూర్, లాల్ సింగ్ తండా గ్రామాల నుండి ఒక్కొక్కరు నామినేషన్ దాఖలు చేశారు. చెరువు ముందలి తండా (ఏ), అంతారం, బండవెల్లికిచర్ల గ్రామాల నుండి రెండు నామినేషన్లు దాఖలు చేశారు, కుల్కచర్ల నుండి ముగ్గురు నామినేషన్లు దాఖలు చేయగా మండల వ్యాప్తంగా 25 మంది వార్డు సభ్యులగా నామినేషన్ దాఖలు చేసినట్లు అధికారులు తెలిపారు.



కుల్కచర్లలో...

## దేవరయాంజాల్ బస్తీ దవాఖాన వద్ద మెడిసిటీ ఉచిత వైద్య శిబిరం...



**శామిర్‌పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్, 03):** తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవరయాంజాల్ బస్తీ దవాఖాన వద్ద మెడిసిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. స్థానికులందరికీ ప్రాథమిక ఆరోగ్య సేవలను సులభంగా అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో సాధారణ ఆరోగ్య పరీక్షలు, బీపీ, షుగర్, కంటి పరీక్షలు వంటి వైద్య సేవలను నిపుణుల బృందం ఉచితంగా అందించింది. అవసరమైన మందులను శిబిరం వేదికగానే రోగులకు పంపిణీ చేశారు. వైద్య పరీక్షల నిర్వహణలో డాక్టర్ మేఘన,డాక్టర్ సాహితి,డాక్టర్ ప్రియలతో పాటు మార్కెటింగ్ విభాగ ప్రతినిధి ఆర్.సంజయ్ బాబు,సిబ్బంది టి.కావ్య, సిహెచ్. కవితలు కృషి చేశారు. సేవా కార్యక్రమాన్ని పరిశీలించి ప్రోత్సహించేందుకు ముఖ్య అతిథులుగా ఆర్టీఏ సభ్యులు,మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి,పేండం లక్ష్మీనారాయణ,ఎన్.వై. అశోక్,ఈరగళ్ల మహేందర్, రామిడి శశిధర్ రెడ్డి,మోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరయాంజాల్‌లో 26వ బ్యాచ్‌కు వృత్తి నైపుణ్య శిక్షణ అడ్మిషన్లు...

● యువతకు ఉపాధి బాట ● మూడు నెలల ఉచిత శిక్షణ : డివైఎస్వో దామోదర్ రెడ్డి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (డిసెంబర్, 3):** జిల్లా యువజన మరియు క్రీడల విభాగంఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో 26వ బ్యాచ్ అడ్మిషన్లు కొనసాగుతున్నాయని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన మరియు క్రీడల అధికారి దామోదర్ రెడ్డి ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు.

ఈ శిక్షణా కేంద్రం దేవరయాంజాల్లో, తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్ సబ్‌స్టేషన్ పక్కన కొనసాగుతోందన్నారు. ఇందులో కంప్యూటర్, బ్యూటీషియన్, మగ్గం అండ్ ఫ్యాషన్ డిజైనింగ్ ట్రేడ్‌లలో మూడు నెలల పాటు పూర్తిగా ఉచితంగా నిపుణులచే శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, శిక్షణ పొందేందుకు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాల కోసం జిల్లా కలెక్టరేట్ యువజన మరియు క్రీడల అధికారి కార్యాలయంలో నేరుగా సంప్రదించవచ్చని, అలాగే ఈ ఫోన్ నెంబర్ 7660919518కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు.

ప్రభుత్వం అందిస్తున్న ఈ వృత్తి శిక్షణా కార్యక్రమం జిల్లాలోని యువతకు ఉపాధిలో నైపుణ్యం, ఆత్మవిశ్వాసం కల్పిస్తూ స్వయం ఉపాధి దిశగా దోహదపడుతుందని దామోదర్‌రెడ్డి వెల్లడించారు.

## దివ్యాంగుల పట్ల వివక్షత చూపకూడదు మర్పల్లి ఎంఇఓ కే అంజిలయ్య

**మర్పల్లి మేజర్‌న్యూస్ (డిసెంబర్ 03)**
దివ్యాంగుల పట్ల వివక్షత చూపకూడదనీ వారినిమనలో ఒకరిగా ప్రేమించి ఆప్యాయత చూపాలనీ అదే మానవమానవత్వమని మర్పల్లిఎంఇఓ కే అంజిలయ్య అన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారిని రేణుకాదేవి ఆదేశాల మెరకు మర్పల్లి ఉన్నత,ప్రాథమిక పాఠశాలలో బుధవారము ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల పిల్లలు వారి తల్లి తండ్రులతో వారిని అట పాటలతో అలరించి వారి బహుమతులుఅంద చేసి వారికి భోజన సదూపాయం కల్పించినట్లు ఆయన తెలిపారు.దివ్యాంగు లుమనలో ఒకరనీ మరిచి పోకూడదనీ మదర్‌తేరిస్సా చెప్పినట్లు ప్రార్థించే పెదవులకన్న సహాయం చేసే చేతులు మిన్నా అని ఆయన తెలిపారు.దివ్యాంగులతో కలిసి ఉంటే వారి మనోధైర్యం పెరుగుతుందనీ ఆయన సూచించారుఈ కార్యక్రమంలో సేకపషల్ టీచర్ లక్షన్,ప్రధానోపాదాయులురాలు ఉమాదేవిలు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంజనేయ స్వాముల ఇరుముడి కార్యక్రమం

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03)ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డి పల్లి అంతిరింతర కొండపై వెలిసిన శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం, ఎర్రబీక్య తండా ఆంజనేయ స్వామి ఆలయంలో బుధవారం ఆంజనేయ స్వాములు ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న సంఘ సేవకులు, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు పాపిశెట్టి రాము ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. అనంతరం ఆంజనేయ స్వాములు ఇరుముడి తో మద్ది మడుగు బయలుదేరి వెళ్లిన వారికి ఆయన ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో హనుమాన్ స్వాములు చెన్నకేశవులు, కొండల్, గణేష్ కిషన్ రమేష్ హనుమంతు, మొత్య, వినోద్, రమేష్, నంగ్రియా తదితరులు పాల్గొన్నారు.



# మరోమారు ఏకగ్రీవ గ్రామపంచాయతిగా పల్లెతాండ

- సర్పంచ్‌గా ఇస్లావత్ సరిత దేవిలాల్, ఉపసర్పంచ్‌గా కేతావత్ సేవనాయక్‌లను ఏకగ్రీవం చేసిన తాండవాసులు
- రెండు దఫాలుగా ఏకగ్రీవంతో ఐక్యతను చాటి అందరికి ఆదర్శంగా పల్లెతాండవాసులు



ఏకగ్రీవ సర్పంచ్,ఉపసర్పంచ్‌గా ఎన్నికైన ఇస్లావత్ సరిత, సేవానాయక్‌లు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 03): ఉమ్మడి ఆర్కపల్లి గ్రామపంచాయతి పరిధిలో ఉండి తెలంగాణ ఆవిర్భావ అనంతరం జనాభా ప్రాతిపధికన ప్రత్యేక గ్రామపంచాయతిగా ఏర్పాటుకాబడ్డ పల్లెతాండ గ్రామపంచాయతి 2019 సాధారణ ఎన్నికలతో పాటు ఈ సాధారణ ఎన్నికల్లో సైతం ఏకగ్రీవం అయ్యింది. ఈ మేరకు బుధవారం తాండప్రజలు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులంతా సమావేశమై తమ గ్రామపంచాయతిని ఏకగ్రీవం చేసుకొని సర్పంచ్‌గా ఇస్లావత్ సరితదేవిలాల్, ఉపసర్పంచ్‌గా కేతావత్ సేవతో పాటు 8 మందివార్డుసభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కాగా మూడవదశ పోలింగ్‌లో భాగంగా ఈనెల 17న మాడ్గుల మండలంలో సాధారణ ఎన్నికల పోలింగ్ జరుగనుండగా ఈనెల 5వరకు నామినేషన్ల దాఖలుకు తుదిగడువు ఉన్నందున పల్లెతాండ గ్రామపంచాయతి ఏకగ్రీవం అయినట్లు అధికారిక ప్రకటన వెలువడాల్సివుంది.



ఏకగ్రీవ సమావేశంలో తాండవాసులు, నాయకులు, మాజీప్రజాప్రతినిధులు

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్‌లుగా ఎన్నుకోండి



శంషాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03) : శంషాబాద్ లో నిర్వహించిన పత్రిక సమావేశంలో తెలంగాణ రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ రాష్ట్ర అధ్యక్షులు రాచమల్ల సిద్దేశ్వర్ మాట్లాడుతూ... ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఎన్నుకోవాలని రాచమల్ల సిద్దేశ్వర్ కోరారు.

ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నందున కాంగ్రెస్ సర్పంచులు గెలిస్తే గ్రామాలు ఇంకా బాగుపడతాయని అన్నారు. గ్రాష్టంలో గత 2 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ, ప్రజాపాలన పేరుతో ప్రజల ఇంటికే ప్రభుత్వ సేవలు చేరే విధంగా పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాదును మరియు తెలంగాణను దేశవ్యాప్తంగా ఒక మంచి స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుంది. గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో సర్పంచుల ద్వారా పనులు చేయించి వారికి బిల్లులు ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురిచేశారని అన్నారు. గత ప్రభుత్వం బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు పాలించిన సమయంలో ఒక పేదవారికి కూడా స్వంత ఇల్లు అందేలా చేయలేకపోయిందని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో దాదాపు 4.5 లక్షల ఇళ్ల నిర్మాణానికి అనుమతి ఇచ్చి, పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని తెలిపారు. అంతే కాకుండా సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు తదితర సంక్షేమ పథకాల తో పేద వారికి కూడు గూడు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. ఆర్థికంగా బలహీనమైన రాష్ట్రాన్ని తిరిగి పటిష్టం చేస్తున్న ప్రభుత్వం రైతు రుణమాఫీ, వడ్లకు బోనస్, ఉద్యోగాల భర్తీ వంటి సంక్షేమ కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తోందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నాసిరకం చీరలు పంచగా, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన ఇందిరమ్మ చీరలు అందజేస్తోందని రాచమల్ల సిద్దేశ్వర్ అన్నారు.

# మాడ్గుల మండలంలో తొలిరోజు అట్టహాసంగా నామినేషన్లు దాఖలు

**★మండలంలోని 11 క్లస్టర్లలో సర్పంచ్ స్థానాలకు 29, వార్డుసభ్యుల స్థానాలకు 48 నామినేషన్లు దాఖలు**



నల్లజెర్వు సర్పంచ్ అభ్యర్థితో నామినేషన్ దాఖలు చేయిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 03): మాడ్గుల మండలంలోని 34 గ్రామపంచాయతిలు, 302 వార్డులకు గాను ఈనెల 17న జరుగనున్న పోలింగ్ నేపథ్యంలో బుధవారం ఆయా జి.పిలకు చెందిన 29మంది సర్పంచ్ స్థానాలకు, 48మంది వార్డుసభ్యుల స్థానాలకు తమ నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి నర్సాయపల్లి కాంగ్రెస్ మద్ధతు అభ్యర్థినీ కొత్త జ్యోతిపాండుగౌడ్‌తో అదేవిధంగా కాశగూడెం గ్రామపంచాయతి సర్పంచ్ అభ్యర్థి చాంద్‌పాష, వార్డుసభ్యుల స్థానాల అభ్యర్థులతో నామినేషన్లు దాఖలు చేయించారు. మండల పరిధిలోని నల్లజెర్వు గ్రామపంచాయతి కాంగ్రెస్ మద్ధతు సర్పంచ్ అభ్యర్థిగా కట్ట సహనశేఖర్‌తో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్డిరెడ్డి వెంకట్‌రెడ్డి, వడ్డేపల్లి నవీన్‌గౌడ్‌లు నామినేషన్ దాఖలు చేయించారు. అదేవిధంగా మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతి కాంగ్రెస్ మద్ధతు సర్పంచ్ అభ్యర్థులుగా సిరగోని జంగయ్యయాదవ్, జెల్ల రమేష్‌గౌడ్‌లతో మండల కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షులు, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య నామినేషన్లు దాఖలు చేయించారు. కాగా నామినేషన్ల దాఖలుకు సాయంత్రం 5గంటలు అయినప్పటికి నామినేషన్ల వివరాలను మాత్రం మండల పరిషత్ అధికారులు రాత్రి 8-45 గంటలకు ప్రకటన ద్వారా జారీచేయడం గమనార్హం.



బ్రాహ్మణపల్లి కాంగ్రెస్ నాయకులతో కలిసి నామినేషన్ వేస్తున్న అభ్యర్థి రమేష్‌గౌడ్

# అబ్దుల్లాపూర్ మెట్‌లో మూడో విడత నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

-14 గ్రామాలకు 14 మంది సర్పంచ్ అభ్యర్థులు

-134 వార్డులకు 77 మంది వార్డు అభ్యర్థుల నామినేషన్లు దాఖలు







అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03) : అబ్దుల్లాపూర్ మరట్ మండల పరిధిలో మూడో విడత గ్రామ పంచాయతీ నామినేషన్ల ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. మండల పరిధిలో మొత్తం ఐదు క్లస్టర్లను అధికారులు ఏర్పాటు చేయగా.. అబ్దుల్లాపూర్ క్లస్టర్ పరిధిలో 04 సర్పంచ్ అభ్యర్థులు, 19 మంది వార్డు మెంబర్ల అభ్యర్థులు, బాటసింగారం క్లస్టర్ పరిధిలో 04 సర్పంచ్ అభ్యర్థులు, 13 మంది వార్డు మెంబర్ల? అభ్యర్థులు, బండరావిరాల క్లస్టర్ పరిధిలో 01 సర్పంచ్?, 08 వార్డు మెంబర్ల అభ్యర్థులు, అనాజ్‌పూర్ క్లస్టర్ పరిధిలో 03 సర్పంచ్?, 10 మంది వార్డు మెంబర్ల అభ్యర్థులు, లష్కర్?గూడ క్లస్టర్ పరిధిలో 02 సర్పంచ్? అభ్యర్థులు, 09 మంది వార్డు మెంబర్ల నామినేషన్లు దాఖలు అయ్యాయి. మొదటిరోజు మొత్తం 134 వార్డులకు గాను 77 మంది వార్డు మెంబర్ల అభ్యర్థులు.. 14 గ్రామాలకు గాను 14 మంది సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు అధికారులు తెలిపారు. కాగా ఆయా నామినేషన్ కేంద్రాల వద్ద అఇకారులు భారీగా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. అబ్దుల్లాపూర్‌మెట్ క్లస్టర్ నామినేషన్ కేంద్రాన్ని ఎల్బీనగర్ డీసీపీ అనురాధ, అడిషనల్? డీసీపీ కోటేశ్వరరావు, వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి, ఎస్?బీ స్వామి, అబ్దుల్లాపూర్? ఇన్?స్పెక్టర్? వి. అశోక్?రెడ్డి తదితరులు పరిశీలించారు.

# శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో గందరగోళం

### ఇండిగో ఫ్లైట్‌లలో సాంకేతిక లోపం..

శంషాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03) : శంషాబాద్ నుండి ముబై, అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ వెళ్లవలసిన ఫ్లైట్లో తీవ్ర అంతరాయం చోటుచేసుకుంది. దాదాపు 1000 మంది ప్రయాణికులు నిన్న రాత్రి నుంచి ఎయిర్ పోర్ట్ లో నిరీక్షణస్తున్నారు. సమాధానం చెప్పలేని స్థితిలో ఉన్నారు ఇండిగో ఉద్యోగులు యాజమాన్యం. తెల్లవారుజామున రెండు గంటలకు బెంగుళూరు వెళ్లవలసిన ఫ్లైట్ రన్ వే పై రెండు గంటలు నిలిపివేయడంతో, ప్రయాణికుల ఆందోళనతో కిందకు దింపివేసి ఎయిర్ పోర్టులో లో నిరీక్షణ, ఇంకా ఎయిర్ పోర్టులో నే నిరీక్షిస్తున్నారు ప్రయాణికులు. విదేశాలకు వెళ్లవలసిన ప్రయాణికులు (కనెక్టింగ్ ఫ్లైట్ మిస్), వీసా ఇంటర్వ్యూల కోసం వివిధ రాష్ట్రాలకు వెళ్లవలసిన వారు ఇండిగో ఉద్యోగులతో గొడవ, వారికి సమాధానం చెప్పలేక ఇబ్బంది పడుతున్న ఇండిగో సిబ్బంది. సాంకేతిక సమస్యలతో రాత్రి నుండి ఇండిగో విమానాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

### రైస్ మిల్‌పై చర్యలు తీసుకోవాలి - బాధిత రైతు తహసీల్దార్‌కు వినతి



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03) : మండల కేంద్రంలోని రాఘవేంద్ర రైస్ మిల్ పై చర్యలు తీసుకోవాలని మండల కేంద్రానికి చెందిన రైతు ఏర్పుల భాషయ్య తహసీల్దార్ కు పిర్యాదు చేశాడు. ఈ మేరకు ఆయన బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. 4 క్వింటాళ్లు వరి ధాన్యం నూర్పిడి చేయిస్తే 2.3 క్వింటాలు బియ్యం మాత్రమే వచ్చాయని, క్వింటాలు బియ్యం దోచుకున్నారని రైతు ఆరోపించారు. రాఘవేంద్ర రైస్ మిల్ యాజమాన్యం రైతులను నిలువు దోపిడికి పాల్పడుతున్నారని అన్నారు. దోపిడీ చేస్తున్న రైస్ మిల్లుపై చర్యలు తీసుకోవాలని యూత్ కాంగ్రెస్ నాయకుడు ఏర్పుల శ్రీకాంత్ సంబంధిత అధికారులకు, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మెన్ గురునాథ్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డికి దోపిడీపై పిర్యాధు చేసినట్లు చెప్పారు.

# నాగారం మున్సిపల్ రెడ్డి సంఘం

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల మర్యాదపూర్వక భేటీ



**కీసర,మేజర్ న్యూస్, (డిసెంబర్ 03):** నాగారం మున్సిపల్ పరిధిలోని రెడ్డి సామాజిక వర్గంలో బుధవారం నూతన అధ్యాయం ఆవిష్కృతమైంది. నాగారం మున్సిపల్ రెడ్డి సంఘంకు ఇటీవల ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు, స్థానిక రాజకీయ నాయకత్వంతో సమన్వయ బంధాన్ని బలోపేతం చేసే దిశగా ముందడుగు వేశారు.

సంఘం నూతన అధ్యక్షుడు కొడిమాల కొండల్ రెడ్డి నేతృత్వంలో, రెడ్డి సంఘం ప్రతినిధులు నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డిను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని, సంఘం తరఫున శు భాకాంక్షలు తెలిపారు. సమావేశంలో కొండల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం, సామాజిక సమానత్వం కోసం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. సామాజిక సంఘాలు, రాజకీయ నాయకత్వం కలిసి పనిచేసినప్పుడే ప్రజల సమస్యలకు సుస్థిర పరిష్కారం దొరుకుతుందని, రెడ్డి సంఘం కూడా కాంగ్రెస్ నాయకత్వంతో సమన్వయంగా ప్రజా సేవా పథంలో పయనిస్తుందని స్పష్టం చేశారు.దీనికి స్పందించిన శ్రీనివాస్ రెడ్డి, రెడ్డి సంఘం నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. సంఘం చేపట్టబోయే సంక్షేమ, చైతన్య కార్యక్రమాలకు భారత జాతీయ కాంగ్రెస్ – నాగారం మున్సిపల్ తరఫున సంపూర్ణ మద్దతు, సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. సమాజాభివృద్ధికి సామాజిక ఐక్యత, పరస్పర గౌరవం అత్యంత అవసరమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో పలువురు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలి









**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(డిసెంబర్, 03):** గతం నుండి వర్తమానం వరకు టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందిందో ఆ సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించుకోవడం విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమని తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకృష్ణారెడ్డి అన్నారు. ఘట్ కేసర్ మున్సిపాలిటీ కొండాపూర్ లోని సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో ఎడ్యునెట్ ఫౌండేషన్, టాస్క్- ఐబీఎం స్కిల్స్ బిల్డ్ సంయుక్తంగా నిర్వహించిన టెక్ ఎడ్యుకేటర్స్ సమ్మిట్ బిల్డ్- ఎ- థాన్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన చేతుల మీదుగా శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న 60 మంది ఫ్యాకల్టీ లకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ యుగంలో టెక్నాలజీని సృజనాత్మకంగా వినియోగిస్తే దేశం ప్రపంచ పోటీలలో ముందంజలో నిలుస్తుందన్నారు. విద్యాసంస్థలు ఇండస్ట్రీ తో కలిసి పనిచేసి కొత్త ప్రయోగాలను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ సీఈవో శ్రీకాంత్, కళాశాల చైర్మన్ ఏ.వి. రమణారెడ్డి, డైరెక్టర్ డాక్టర్ మల్లాది రమాకాంత్ రెడ్డి, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జానకిరాములు, కార్యక్రమ కన్వీనర్ పి. అరుణ్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి




ప్రమాదంలో మృతి చెందిన చెన్నయ్య

**కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 3):** రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన కొడంగల్ పట్టణ శివారులో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు నారాయణపేట జిల్లా కోస్గి పట్టణానికి చెందిన మణికొండ చెన్నయ్య (25) బైక్‌పై బుధవారం కొడంగల్ నుంచి రావుల్‌పల్లి వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో దౌల్తాబాద్ మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన దస్తప్ప, రాములమ్మ దంపతులు బైక్‌పై వస్తుండగా కొడంగల్ పట్టణ శివారులోని బుల్కాపూర్ గేటు సమీపంలో ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ సంఘటనలో తీవ్ర గాయాలైన చెన్నయ్య అక్కడిక్కడే మృతి చెందగా దస్తప్ప, రాములమ్మలకు తీవ్ర గాయాలు కావడంతో 108 వాహనంలో కొడంగల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# షోలే'కు గోల్డెన్ జూబ్లీ

### 4కే డిజిటల్ వెర్షన్‌ను తిరిగి విడుదల చేయనున్న సినీపోలిస్!

హైదరాబాద్, జూబ్లీహిల్స్ న్యూస్: భారతదేశంలో అంతర్జాతీయ ప్రదర్శనశాలల ప్రవేశానికి మార్గదర్శకంగా నిలిచిన సినీపోలిస్ ఇండియా , భారతీయ చలనచిత్ర చరిత్రలో మైలురాయిగా నిలిచిన 'షోలే' సినిమా స్వర్ణోత్సవ వేడుకలను ప్రకటించింది. ఈ సందర్భంగా ఈ క్లాసిక్ చిత్రాన్ని దేశవ్యాప్తంగా థియేటర్లలో 4%ఖ% రి-రిలీజ్ చేయనుంది. విడుదల తేదీ: 1975 క్లాసిక్ అయిన 'షోలే' సినిమా డిసెంబర్ 12 నుండి దేశంలోని ఎంపిక చేసిన సినీపోలిస్ సినిమా హాళ్లలో ప్రదర్శించబడుతుంది. ప్రత్యేకత: ఈ సినిమా ఒరిజినల్ అన్‌కట్ వెర్షన్‌లో, 4%ఖ% డిజిటల్‌గా రీమాస్టర్ చేయబడి ప్రదర్శించబడుతుంది. ధర్మేంద్రకు మద్దతు: ఈ సందర్భంగా 'వీరు' పాత్ర పోషించిన లెజెండరీ నటుడు ధర్మేంద్ర ఆరోగ్యంపై ప్రేక్షకులలో ఉన్న సెంటిమెంట్‌ను, ప్రార్థనలను సినీపోలిస్ ప్రస్తావించింది. ఆయనకు నిరంతర బలం, మంచి ఆరోగ్యం కలగాలని సినీపోలిస్ ఆకాంక్షించింది.తరాలకు వారసత్వం: సినిమా గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో భాగం కావడం తమకు దక్కిన గౌరవంగా సినీపోలిస్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ దేవాంగ్ సంపత్ తెలిపారు. "షోలే సినిమా భారతీయ ప్రేక్షకులను ఐదు దశాబ్దాలుగా ప్రభావితం చేస్తూ, మన సంస్కృతికి ఒక రూపాన్ని ఇచ్చింది. ఈ చిత్రం పాత తరానికి వెచ్చని జ్ఞాపకాలను తిరిగి తీసుకురావాలని, కొత్తగా చూసేవారికి అద్భుతమైన అనుభూతిని ఇవ్వాలని ఆశిస్తున్నాము" అని ఆయన అన్నారు. సాంస్కృతిక ప్రాముఖ్యత: 'గబ్బర్' చెప్పే "కిత్నే ఆద్మీ థే?" డైలాగ్ నుండి జై, వీరుల స్నేహం వరకు, 'షోలే' భారతీయ సాంస్కృతిక జ్ఞాపకశక్తిని తీర్చిదిద్దింది. ఈ సినిమాను తాతలు, తల్లిదండ్రులు, యువ ప్రేక్షకులు తక్షణమే గుర్తించగలరు. బృందావనంలో కలిసి సినిమా చూసే అనుభవాన్ని ప్రేక్షకులు తిరిగి ఆస్వాదించడానికి ఇష్టపడుతున్న తరుణంలో, ఈ క్లాసిక్ సినిమా తిరిగి విడుదల కావడం ఒక ముఖ్యమైన అవకాశం.

# రెండు రోజులు 'ప్రజావాణి'

### • జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03):** ఎస్పి కార్యాలయంలో వారంలో రెండు రోజులు ప్రజావాణి కార్యక్రమం ని ర్వ హి ం చ డ ం జరుగుతుందని జిల్లా ఎస్పి స్నేహ మెహ్రా ఒక ప్రకటనలో తెలిపారు. పెండింగ్, అడ్వార్స్ ఫిర్యాదు దారులు ప్రత్యేకంగా కలవడానికి, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ప్రతి మంగళ, గురు వారాలు ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంట వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే ఎప్పుడైనా జిల్లా ఎస్పీని నేరుగా కలవడానికి అవకాశం ఉంటుందన్నారు. పెండింగ్‌లో ఉన్న అడ్వార్స్ పిటిషన్లను పరిష్కరించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఎలాంటి సంకోచం లేకుండా, ధైర్యంగా తమ సమస్యలను విన్నవించుకోవాలని కోరారు.

## మేడ్చల్ ఇండస్ట్రియల్ ఏరియాలో నేడు బి.ఆర్.ఎస్ ధర్నా

**మేడ్చల్,మేజర్ న్యూస్(డిసెంబర్,03):** తెలంగాణ రాష్ట్రంలో ఇండస్ట్రియల్ భూములను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలకు విక్రయిస్తోందంటూ ఆరోపిస్తూ, భారత రాష్ట్ర సమితి ఈ నెల 4న మేడ్చల్ ఇండస్ట్రియల్ ఏరియాలోని బస్ స్టాప్ వద్ద ధర్నా నిర్వహిం చనున్నట్లు బుధవారం ప్రకటనలో వెల్లడించింది. అడ్డగోలు భూముల అమ్మకాలతో పరిశ్రమల అభివృద్ధి దెబ్బతింటోందని, ప్రభుత్వ నిర్ణయం రాష్ట్ర భవిష్యత్తుకు హానికరమని బి.ఆర్.ఎస్ నేతలు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, అలాగే ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు పాల్గొననున్నట్లు పార్టీ జిల్లా వర్గాలు తెలియజేశాయి. ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ భాస్కర్ యాదవ్ పిలుపుని చ్చారు. పరిశ్రమలకు కేటాయించిన భూములను ప్రైవేటీకరించడం తక్షణమే ఆపాలని, రాష్ట్ర వ్యాప్తంగా దీనిపై ప్రజలు, కార్మికులు, పరిశ్రమ వర్గాలు స్పందించాలని ఆయన కోరారు. ప్రజా ప్రయోజనాలను విస్మరించి, భూము లను వ్యాపార ప్రయోజనాలకు అమ్మేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై బి.ఆర్.ఎస్ పార్టీ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఈ నిర్ణయాన్ని ఉపసంహరి ంచుకునే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేసింది.

### పరిగి మండలంలో సర్పంచ్ స్థానాలకు

## 18, వార్డు సభ్యులకు 24 నామినేషన్లు...

**పరిగి. మేజర్‌న్యూస్ (డిసెంబర్ 03):** 3వ విడతలో ప్రారంభమైన సర్పంచుల ఎన్నికల్లో భాగంగా బుధవారం మొదటి రోజు పరిగి మండల పరిగిలో మొత్తం 32 గ్రామ పంచాయతీలకు గాను 18 నామినేషన్లు వేశారు. అదే విధంగా 268 వార్డు సభ్యులకు గాను 24 నామినేషన్లు దాఖలు చేశారు. నేడు రేపు నామినేషన్లు పెరిగే అవకాశం ఉంది.

## వార్డు కార్యాలయంలో మహిళా సంఘాలతో సమావేశమైన కార్పొరేటర్ సామల హేమ

**సీతాఫలమండి, మేజర్ న్యూస్:** నామాలగుండు వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ సామల హేమ మహిళా సంఘాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ఆరోగ్య సేవలు, పిల్లల విద్య, గృహ సమస్యలు, భద్రత వంటి అంశాలను ప్రస్తావించారు. మమిళలు చెప్పిన ప్రతి అంశాన్ని కార్పొరేటర్ సామల హేమ దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులతో సమన్వయం చేసి పరిష్కారాలు చూపిస్తామని భరోసా ఇచ్చారు. మహిళల అభివృద్ధి లేకుండా సమాజ అభివృద్ధి సాధ్యం కాదు. ప్రతి మహిళ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునేలా కృషి చేస్తాను అని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యూసిడి అధికారిని ధను శ్రీ మహిళ సంఘాల నేతలు పాల్గొన్నారు.